

సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం 15 నెలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి హామీలు నిలబెట్టింది. జగన్ వదిలిన రూ.10 లక్షల కోట్ల అప్పులను తీరుస్తూ ముందుకు సాగుతున్నా, వైసీపీ నేతలు మాత్రం దుష్ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


బుధవారం 10.09.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 145 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



# రెండంకెల వృద్ధిపై సంతృప్తి

- జాతీయ సగటును దాటిన రాష్ట్ర వృద్ధి రేటు • జీఎస్డీపీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు - 10.50 శాతం వృద్ధి నమోదు
- రూ.3,57,894 కోట్లకు చేరిన జీవీఏ విలువ • 2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం :** సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. మిగతా 2లో...



## గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు రద్దు

**తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఇటీవల విడుదలైన గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ మంగళవారం సంచలన తీర్పు ఇచ్చింది.

మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ చేయాలని, ఆ రీవాల్యుయేషన్ ఆధారంగా ఫలితాలు ప్రకటించాలని టిజిపిఎస్సి ఆదేశించింది. రీవాల్యుయేషన్ సాధ్యం కానట్లయితే మళ్లీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది.

మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు మిగతా 2లో...

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ విజయం



**న్యూఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్):** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బీఎస్. సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. దీనితో భారత 17వ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఎన్డీఏ అభ్యర్థిగా నిలబడిన ఆయనకు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరఫున పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీనితో 152 ఓట్ల మెజారిటీతో రాధాకృష్ణన్ ఘనవిజయం సాధించారు.

**జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో :** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి భర్తీ చేసేందుకు ఇవాళ పోలింగ్ జరిగింది. ఈ పదవి కోసం ఎన్?డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీపడ్డారు. ఈ పోలింగ్‌లో మొదట ప్రధాని నరేంద్రమోదీ ఓటు వేశారు. తర్వాత వరుసగా కేంద్రమంత్రులు ఓటు వేశారు. ఈ ఎన్నికలో ఎంపీలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు పంపిణీ చేయగా తమ ప్రాధాన్యం ప్రకారం ఆయా అభ్యర్థులకు ఓట్లు వేశారు.

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఇతర సీనియర్‌నేతలు వరుసగా వచ్చి ఓటు వేశారు. సమాజ్‌వాదీపార్టీ అధినేత అఖిలేశ్‌యాదవ్ సహా ఇండీ కూటమి నేతలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**గెలుపు లాంఛనమే!** పార్లమెంటు ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యులు 788 మంది ఉండగా ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఈ 781మంది ఓటు వేసేందుకు అర్హులు. అయితే నలుగురు సభ్యులు ఉన్న బీఆర్ఎస్, ఏడుగురు సభ్యులు ఉన్న బీజేడీ, ఒక సభ్యుడు ఉన్న శిరోమణి అకాలీదళ్ ఓటింగ్‌లో పాల్గొనడం లేదని ముందే ప్రకటించాయి. ఈ పన్నెండు మందిని మినహాయిస్తే, ఉపరాష్ట్రపతి ఎలక్షన్ పోలింగ్‌లో 769 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ ఎన్నికలో గెలిచేందుకు 391 మంది సభ్యుల ఓట్లు అవసరం కాగా, అధికార ఎన్డీఏకు 425 మంది సభ్యులు ఉన్నారు. వైసీపీకి చెందిన 11మంది కూడా ఎన్డీఏ కూటమికే మద్దతు తెలిపారు.

మరోవైపు ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 324 మంది ఎంపీల మద్దతు మాత్రమే ఉంది. కనుక ఈ గణాంకాల ప్రకారం ఎన్డీఏ అభ్యర్థి గెలుపు లాంఛనమే అయ్యింది.- 2లో...

## విజయ రహస్యం ఏమిటి?

- **కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి లోకేష్ భేటీలో ఆసక్తికర చర్చ**



**న్యూఢిల్లీ:** కేంద్ర జలశక్తి మంత్రి సీ ఆర్ పాటిల్‌ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పోటీచేసిన తొలి ఎన్నిక నుంచి గత 4విడతలుగా అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేష్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఆంధ్రప్రదేశ్లో గత 15నెలలుగా కూటమి పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లోకేష్.. కేంద్రమంత్రికి వివరించారు. గుజరాత్ లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా 4సార్లు సీ ఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీ ఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారిని దేశంలోనే మొదటి "స్మోక్‌లెస్ జిల్లా"గా తీర్చిదిద్దారు. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. వస్త్ర-వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నవసారి పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశకోవిడ్ సమయంలో, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించారు.


## దసరా మహోత్సవాలకు ఆహ్వానం



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును దసరా మహోత్సవాల్లో హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న ఉత్సవాలకు రావాల్సిందిగా క్యాంప్ కార్యాలయంలో కలసి పత్రిక అందజేశారు.

సాంప్రదాయబద్ధంగా జరిగిన కార్యక్రమంలో అర్చకులు ముఖ్యమంత్రి ను ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు. దేవస్థానం అధికారులు ఉత్సవాలలో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి స్థాయి గౌరవాన్ని ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

## నేపాల్ ప్రధాని రాజీనామా



**ఖాట్మండు :** నేపాల్ ప్రధాని కె.పి. శర్మ ఓలి మంగళవారం రాజీనామా చేశారు. వందలాది మంది ఆందోళనకారులు ప్రధాని కార్యాలయంలోకి ప్రవేశించడంతో కె.పి. శర్మ ఓలి రాజీనామా చేసినట్లు ఆయన సన్నిహితుడు ప్రకాష్ సిల్వాల్ తెలిపారు. భక్తపూర్‌లోని బాల్‌కోట్‌లో ఓలి నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ప్రాంతం ఖాట్మండుకు తూర్పున ఉంది. నిరసనకారులు అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ వ్యక్తిగత నివాసానికి కూడా నిప్పంటించారు. ఆందోళనకారులు అధ్యక్షుని నివాసాన్ని ధ్వంసం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నేపాలీ మాజీ ప్రధానులు పుష్ప కమల్ దహల్ అలియాస్ ప్రచండ, షేర్ బహదూర్ దేవుబా, ఇంధన మంత్రి దీపక్ ఖడ్కా ఇళ్లను కూడా నిరసనకారులు ధ్వంసం చేశారు. నిరసనకారులు నేపాలీ పార్లమెంటు భవనాన్ని కూడా ధ్వంసం చేసి నిప్పంటించారు. మిగతా 2లో...

## రైతును మోసం చేసిన వైసీపీ




**అనంతపురం, (జర్నలిస్ట్ ఫైల్):** వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ , పశు సంవర్ధక , మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**సరళీకృతంగా యూరియా సరఫరా :** వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. మిగతా 2లో...

## డ్రోన్ల ద్వారా నిఘా



- **భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన హెూం మంత్రి అనిత**

**అనంతపురం, (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రేపు అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 5వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత పాలకులు బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని, తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. మిగతా 2లో...

## నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు




**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం నాడు అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మరోవైపు ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం మిగతా 2లో...

## పెట్టుబడులకు పూర్తి సహకారం



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని, విధ్య, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ఖండాంతరాలు దాటిన ప్రవాసాంధ్రులు మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు రోజుల పాటు జర్మనీలోని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశంలోని ఫ్రాంక్ ఫర్ట్ లో ఉన్న భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించి, భారత కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ అ-య్యారు. జర్మనీలో నివశిస్తున్న తెలుగువారి యోగ క్షేమ సమాచారాలను, మిగతా 2లో...




## రాజకీయాల్లో చట్టబద్ధ అవినీతి ప్రజాస్వామ్యానికి కొత్త సవాలు !

ఓట్లు, ప్రభుత్వ ఆస్తులు, సామాజిక పథకాలు – ఇవన్నీ ఇప్పుడు రాజకీయ వ్యాపార వేదికగా మారిపోయాయి. చట్టబద్ధ అవినీతి ప్రజాస్వామ్యాన్ని నేరుగా పరీక్షిస్తోంది. ఇప్పటి రాజకీయ వ్యవస్థలో అవినీతి అనేది అష్టాదశ రూపాలుగా విస్తరించింది. అందులో చట్టబద్ధ అవినీతి ఒక ప్రధాన రూపంగా మారింది. పాలకులు ప్రజల ఓట్లను మాత్రమే కాక, ప్రభుత్వ ప్రాజెక్టులు, పథకాలను కూడా తమ రాజకీయ లాభాల కోసం వినియోగిస్తున్నారు. అప్పులు, పరోక్ష పన్నులు, నగదు బదిలీ ద్వారా ప్రజలకు తెలిసే విధంగా కాకుండా సొమ్ములు తీస్తూ, 'ఉచితానుచితాలు' పేరుతో సామాజిక అభివృద్ధి పథకాలుగా మలచడం ఇప్పుడు సాధారణం. ప్రభుత్వం రూపకల్పన చేసిన పెద్ద ప్రాజెక్టులు, పథకాలు ప్రజల కష్టాన్ని ఎదుర్కోవడం కాదు, పాలకుల వ్యూహాలకు మద్దతుగా మారుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ మరియు ఆర్థిక సంక్లిష్టతలను సృష్టిస్తోంది.

**ఎలక్టోరల్ బాండ్లు: చట్టబద్ధ అవినీతి కొత్త ముసుగు**

2017లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్లు వ్యవహారం, నిజానికి ఎన్నికల నిధుల పారదర్శకతను పెంచే ప్రయత్నంగా అందుబాటులోకి వచ్చింది. 1951లో వచ్చిన ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 29(ఎ) ప్రకారం, జాతీయ మరియు గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలకు 1,000 రూపాయల నుండి 1 కోటి రూపాయల వరకు నిధులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా చట్టబద్ధంగా సమకూర్చుకోవడానికి అవకాశం కల్పించబడింది. అయితే, 2019 నుండి 2024 వరకు 18,299 ఎలక్టోరల్ బాండ్లలో 9,857 కోట్ల రూపాయలు పార్టీ ఖాతాల్లో జమయ్యాయి. దీనిలో ఎక్కువగా (6,060 కోట్ల రూపాయలు) కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వద్దే నిలిచాయి. పెద్ద పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, వ్యాపార సంస్థలు ప్రధానంగా ఈ బాండ్లను కొనుగోలు చేయడం, చట్టబద్ధ అవినీతికి మరో కోణాన్ని చూపిస్తోంది.

**మౌనంగా ఉండే దర్యాప్తు: ప్రజాస్వామ్యానికి సమస్య**

సుప్రీం కోర్టు నిజాలను బయటకు తెచ్చినప్పటికీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి, సిబిఐ, ఐటిఈ వ్యవహారంలో మౌనంగా ఉండడం ప్రశ్నార్థకం. 4300 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరగకపోవడం ప్రజల నమ్మకాన్ని ధ్వంసం చేస్తోంది. చట్టబద్ధ అవినీతి అయినా, దానికి సంబంధించిన నిజాలను బయటకు తేవడం, పారదర్శకతను నెలకొల్పడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ, ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి ఇప్పుడే సమగ్ర చర్య తీసుకోవడం అత్యవసరం. ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం రాజకీయాలు, పెట్టుబడిదారుల మధ్య నేరుగా అనుబంధాన్ని చూపిస్తూ, ప్రజాస్వామ్యానికి కొత్త మాయాచుట్టాన్ని చేర్చింది.

ఇంతవరకు చట్టబద్ధ అవినీతి ఎలా ప్రజాస్వామ్య వ్యవస్థలో మోసాన్ని చేర్చిందో, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా జరిగిన నిధుల సరళీకరణ, పెట్టుబడిదారుల భాగస్వామ్యం, కేంద్ర దర్యాప్తు సంస్థల నిర్లక్ష్యంఇవి అన్ని కలిసే ఈ వ్యవహారం ప్రజాస్వామ్యానికి కొత్త సవాలు. నిజాలు వెలికితీసే, పారదర్శక దర్యాప్తు జరపడం ద్వారా మాత్రమే ప్రజలకు న్యాయం, రాజకీయ వ్యవస్థకు విశ్వాసం తిరిగి లభిస్తుంది.

**-అజయ్ చంద్ర, ఎడిటర్, జర్నలిస్ట్ ఫైల్**

## డ్రోన్ల ద్వారా నిఘా

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతో పాటు వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడ ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు.

## రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది




**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):**మండల పరిధిలోని బోడిపాలెం,కొతివానిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ సాగు చేయు రైతులు పంటల వివరాలను ఆన్లైన్ చేయించుకోవలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు వేశారు. మరోవైపు ఇప్పటికే ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు పరీక్షలు రద్దు చేయొద్దని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు తుది తీర్పు ఇచ్చి ఫలితాలను రద్దు చేసింది.

## నేపాల్ ప్రధాని రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

నిరసనకారులు నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్) కార్యాలయాలతో పాటు ఓలి పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కూడా ముట్టడించేందుకు యత్నించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఓలి ప్రభుత్వానికి నేపాలీ కాంగ్రెస్ మద్దతు కొనసాగుతోంది. హింసాత్మక ఘటనలతో ఖాట్మండులోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మంగళవారం పాక్షికంగా మూసివేసినట్లు విమానయాన సంస్థ తెలిపింది. రాజధాని ఖాట్మండు సహా పలు ప్రధాన నగరాల్లో గత రెండు రోజులుగా నిరసనలు, ఆందోళనలు, హింస చెలరేగిన సంగతి తెలిసిందే.

రాజీనామా అనంతరం నేపాల్ ప్రధాని మీడియాతో మాట్లాడారు. సమస్యకు పరిష్కారం కోసం, రాజకీయంగా పరిష్కరించేందుకు సహాయం చేయడానికి రాజీనామా చేశానని అన్నారు.

# రెండంకెల వృద్ధిపై సంతృప్తి

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి:** జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ. 3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని



రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**వ్యవసాయం, అనుబంధ రంగాలు :** తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ. 46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ. 32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

**పరిశ్రమల రంగం :** మైనింగ్-క్వారీయింగ్‌లో రూ. 10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ. 40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ. 31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.

**సేవా రంగం :** హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ. 25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ. 34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

# ప్రజా సేవలో ఖుద్దుస్

**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):**కాకుమాను మండల పరిధిలోని కొమ్మూరు గ్రామంలో ఖుద్దుస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యశాల కారంచేడు సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. షేక్ అబ్దుల్ ఖుద్దుస్ మాట్లాడుతూ కంటి వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారాన్నారు. 242 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వారిలో 84 మందికి ఆపరేషన్, 40 మందికి కంటి పొరలు చికిత్సలు, 28 మందికి కళ్ళ జోళ్ళు అవసరమని వైద్య సిబ్బంది గుర్తించినట్లు తెలిపారు. వారందరికీ కూడా వెంటనే ఎల్ వి ప్రసాద్ కారంచేడు బ్రాంచ్ నందు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలక్ష్మి, నిజాముద్దీన్, ఖాసిం, బుజ్జి, గౌస్, మాబుసుభని, ఎల్ వి ప్రసాద్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది సతీష్, బాషా, శ్రీనివాసరావు, వెంకట్, లక్ష్మి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

**మట్టి రోడ్డు తో ప్రజల అవస్థలు**

మంగళవారం నాడు నిర్వహించిన ఉచిత కంటి



వైద్య పరీక్షలు కొరకు వచ్చిన ప్రజలు మదరస కు వెళ్ళు మార్గం అస్తవ్యస్తంగా ఉండి సరైన మార్గం లేక బురదలో వెళ్ళుటకు ఇబ్బందులు పడుతూ వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మదరస నందు అనేక మంది నిరుపేద విద్యార్థులకు నిత్యం రాక పోకలు చేస్తుంటారని అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు మార్గం ఏర్పాటు చేయలని కోరారు.

**తొలి నుండి ప్రజా సేవలో ఖుద్దుస్**

తనకు కలిగిన దానిలో తోటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో కొమ్మూరు గ్రామానికి చెందిన డా. షేక్ అబ్దుల్ ఖుద్దుస్ తొలి నుండి సమాజ సేవ కొరకు తన వంతుగా సేవ చేయాలనే లక్ష్యంతో అడుగు ముందుకు వేసి ఖుద్దుస్ ఫౌండేషన్ ను స్థాపించారు. ఆ నాటి నుండి నేటి వరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 36 విడతలుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఒక్క వైద్య శిబిరాలు మాత్రమే గాక మొక్కలు పంపిణీ, ప్రజలు సేదతీరెందుకు అనేక చోట్ల సిమెంట్ బెంచ్ లో ఏర్పాటు చేయించారు. నీరు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం, కరోనా సంక్షోభం సమయంలో అనేక మంది అన్నార్తులకు ఉచితంగా ఆహారం పంపిణీ, ప్రభుత్వ వైద్యశాలలు కు ఉచితంగా లక్షల విలువైన మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఆనేక రకాలుగా ప్రజా సేవ చేస్తూ ఖుద్దుస్ అందరి మన్ననలను పొందుతున్నారు.

# మహా గురుకుల పాఠశాలలో విద్యార్థుల బాధలు

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** బ్రహ్మంగారి మఠంలోని తోట్లపల్లి గ్రామం సమీపంలో ఉన్న అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక అనారోగ్యానికి వ్యాధులకు గురవుతున్నారు విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడంలో జిల్లా అధికారులు స్థానిక అధికార ప్రతినిధులు విఫలమయ్యారని కావున వెంటనే గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కరించాలని SFI డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాహుల్ మండల అధ్యక్ష కార్యదర్శులు అరవింద్, రాజశేఖర్ మాట్లాడుతూ.

మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి గ్రామం సమీపంలో ఉన్న మహా గురుకుల పాఠశాలలో 700 కు పైగా విద్యార్థులు చదువుతున్నారు వారికి భోజనశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు అనారోగ్య గురి అవుతున్నారు, విద్యార్థులకు సరైన భోజనం లేక భోజనంలో నాణ్యత లేక విద్యార్థులు భోజనాన్ని తినలేక దానిని చెత్త డ్రమ్ము లో వేసే పరిస్థితి కనపడుతుంది, ఇది ఇలా ఉంటే మరోవైపు మురికి కాలువ భోజనం చేసే దగ్గరే ఉండటం దారుణం విద్యార్థులు భోజనశాలల్లోకి వెళ్లాలంటే మురికి కాలువ దాటి వెళ్లాలి. దాని ద్వారా అక్కడ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది, భోజనశాలను రోజువారి శుభ్రం చేయకపోవడం వల్ల ఈగల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి, భోజనశాల శుభ్రం చెయ్యకపోవడం వర్కర్ల నిర్లక్ష్యం కనబడుతుంది, అలాగే జిల్లా ఉన్నతాధికారులు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు, కానీ ఇంతవరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయని పరిస్థితి అక్కడ కనబడుతుంది, విద్యార్థులు భోజనం అనంతరం కుళాయి వాటర్ తోనే ప్లేట్లు కడుగుతూ అవే వాటర్ ని తాగాల్సిన పరిస్థితి గురుకుల పాఠశాలలో ఉంది, ఇలాంటి పరిస్థితులలో మహా గురుకుల పాఠశాలల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, పాఠశాలలో మౌనిక సదుపాయాలు లేక విద్యార్థులు రోజు అనారోగ్యం వ్యాధులతో బాధపడుతున్నారు, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక ప్రాంతాల నుంచి వచ్చి పాఠశాలలో చదువుతున్నారు, వారి తల్లిదండ్రులు అనేక ఆశలతో పాఠశాలకు పంపిస్తున్నారు, భోజనశాలలో 100 మంది విద్యార్థులకు 1 వర్కర్ ఉండాలి కానీ, ఇప్పుడు 700 విద్యార్థులకు 4 గురు మాత్రమే వర్కర్లు ఉన్నారు, ముఖ్యంగా గురుకుల పాఠశాల ప్రారంభించినప్పుడు నుంచి అనేక మంది జిల్లా అధికారులు ,DCO, RDO, స్థానిక MLA కూడా చాలాసార్లు సందర్శించారు, కానీ ఇలాంటి సమస్యలు పరిష్కరించకపోవడం చాలా దారుణమని, ఇప్పటికైనా MLA సుధాకర్ యాదవ్ జిల్లాలో ఉన్న ఉన్నత అధికారులు భోజనశాలలో ఉన్న మురికి కాలువను శాశ్వత పరిష్కారం చేయాలని, భోజనంలో నాణ్యత పెంచాలని త్రాగునీరు ప్లాంట్ ఏర్పాటు చేయాలని, భోజనశాలలో 7 మంది వర్కర్లను నియమించి రోజు భోజనశాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ గా డిమాండ్ చేస్తున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే మండల వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సంసిద్ధంగా ఉంటామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, చైతన్యలు పాల్గొన్నారు.

## నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇటీవల లేఖలు రాశారు.

నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీ కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు.

**ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇలా..:**

2025 అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి.

అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించాలి.

నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి.

నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి.

డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి.

డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి.

చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

## పెట్టుబడులకు పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ తెలుగు ఎన్నారైలకు ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. యన్ ఆర్ ఐల అభివృద్ధిదికి ఏ పీ యన్ ఆర్ టి విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో జర్మన్ పెట్టుబడుల అవకాశాలపై మంత్రి శ్రీనివాస్ కాన్సులేట్ జనరల్ బృందంతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంతోపాటు, ఇతర ప్రాధాన్య రంగాల్లో కూడా జర్మన్ పెట్టుబడులకు అవకాశాలను మంత్రి చర్చించారు. జర్మనీలో పలు కంపెనీలలో సిఇవోలు గా కీలక స్థానాలలో ఉన్న పలువురు ప్రవాసాంధ్రులు ఈ సమావేశంలో పాల్గొని విలువైన సూచనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు అందిస్తుందని భరోసా మంత్రి బరోసానిచ్చారు.

ఈ సమావేశంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు ప్రభంజన్, ఉపాధ్యక్షులు సూర్య వెలగ, జవ్వాజి గ్రూప్ సి ఇవో కృష్ణ జవ్వాజి, ప్రవాసాంధ్రులు సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల, నరేష్ కోనేరు, పవన్ కుర్రా, శివ బాతల, వంశీ కృష్ణ దాసరి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

**ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు సీఎం అభినందనలు :** ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. భారత 15వ ఉపరాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరిగింది. పార్లమెంట్ భవనంలో జరిగిన ఈ ఎన్నికలో మొత్తం 767 ఓట్లు పోలవగా ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు పడగా ఇండీ కూటమికి 300, చెల్లనివి 15, 14 మంది సభ్యులు ఎన్నికకు గైర్హాజరయ్యారు. దీంతో ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో సీపీ రాధాకృష్ణన్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు అభినందనలు చెప్పారు. రాధాకృష్ణన్ అపారమైన జ్ఞానం, అనుభవం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి ఎన్నికలో విజయం: మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభాకాంక్షలు :** భారత జాతీయ ప్రజాస్వామ్య కూటమి(ఎన్డీఏ) ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ కు బీజేపీ జాతీయ నాయకుడు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

రాధాకృష్ణన్ పార్లమెంట్ సభ్యుడిగా, గవర్నర్లుగా నిర్వహించిన సేవలలో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ తన విశిష్ట సత్తా, అనుభవంతో వన్నె చల్లుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అభ్యుదయ భావాలతో ప్రజా సేవలో నిరంతరం అంకితమైన రాధాకృష్ణన్, రాజ్యసభ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి, అందున మన్ననలు పొందుతారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ప్రతి నెల 9వ తేదీన మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలకు వచ్చే వారి ఆకలి కడుపుతో వెళ్లకూడదని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు భోజన సదుపాయం అందజేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు ప్రభుత్వ వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మంగారి ఆలయం నుండి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోష తగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతును మోసం చేసిన వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. 50% ప్రయివేటు డీలర్లు, 50% ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా గతంలో అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, 70% ప్రభుత్వం ద్వారా మరియు 30% ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంభించామని అన్నారు. RSK సేవలు మరింత మెరుగుపరిచామని, YCP ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి సరాసరి RSKల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియా అమ్మకాలు జరగగా, కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో RSKల ద్వారా 292కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలియజేశారు.

**విత్తనాలు, భీమా అందచేస్తూ ప్రోత్సాహకాలు :** వైసీపీ కాలంలో విత్తనాలు ఆలస్యంగా, తక్కువ నాణ్యతతో చేరాయని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు రాయితీతో 4.08 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించామని తెలిపారు. కంటింజెంట్ విత్తనాలను 80% రాయితీతో ఇచ్చామని అన్నారు. పంటల భీమా విషయంలో వైసీపీ హయాంలో రైతులు మోసపోయారని, ఉచిత భీమా అంటూ మోసగించి, ప్రీమియం చెల్లింపులు చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 2018-19 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 2020-21లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత %ూవీఖీడ్%తో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 2022-23 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, సమయానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టంచేశారు.

**ఉద్యాన పంటలు & వాణిజ్య పంటల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

గత ప్రభుత్వం 9 ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించిందని, ఏ ఒక్క పంటలో ఒక్క కేజీ అయినా కొనుగోలు చేయలేదని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం సాంప్రదాయ పంటలతో పాటుగా వాణిజ్య పంటల ధరలు కూడా పడిపోయినప్పుడు,



రైతులకు అండదండగా నిలిచి వారిని ఆదుకుందని అన్నారు. HD బర్లీ పొగాకు ధర పడిపోతే 271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 3 సందర్భాలలో టొమాటో ధర పడిపోతే, 4599 మెట్రిక్ టన్నుల టొమాటో పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు.

# అమెరికాకు మిత్రుడైనా భారత్‌కు శత్రువే!

## ప్రధానిమోడీపై ఏఐసిసి చీఫ్ ఖర్గే విసుర్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోడీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోడీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోడీ ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. మీరు మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలనురక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీస్నేహం ద్వితీయంఅని ఆయననొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు. సవరించిన జిఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జిఎస్టీ శ్లాబులను సవరించారని ఆయన పేర్కొన్నారు. చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోడీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోడీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోడీమద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్‌అధ్యక్షుడు. దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహంలేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడంద్వారా భారత్‌అంతర్జాతీయ ఖ్యాతిని మోడీదెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారని ఆరోపించారు. బీహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించారు. మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. ఓట్ల చోరీ అంశం కూడా మా ప్రధాన ఎజెండా అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనినిర్ణయించడం మంచిదేననితెలిపారు. మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది.



## సోషల్ మీడియా నిషేధంపై నేపాల్‌లో తీవ్ర ఆందోళనలు

### ఇరవై మంది మృతి

**కఠ్మాండూ, సెప్టెంబరు 9:** నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధం హింసకు దారి తీసింది. సోమవారం కెపి శర్మఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 20మంది ప్రాణాలుకోల్పోగా.. 300 మందికి పైగా గాయపడ్డారు. ఆందోళనకారులు నేపాల్ పార్ల మెంట్ వద్ద దూసుకొస్తున్న క్రమంలో భద్రతా దళాలతో ఘర్షణ జరిగింది. దీంతో కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేలమంది యువతతో కఠ్మాండూ జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్కచేయలేదు. గడువులోపల కమ్యూనికేషన్లు, సమాచార సాంకేతిక శాఖ వద్ద రిజిస్టర్ కానందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్, ఎక్స్, రెడిట్, లింక్డిన్ వంటి సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం గత గురువారం నిషేధం విధించింది.ఈ మాధ్యమాలు ఆగస్టు 28 నుంచి ఏడురోజుల్లోగా రిజిస్టర్ కావాల్సి ఉంది. ఈ గడువు బుధవారం రాత్రి తీరిపోయినా అవి రిజిస్టర్ కాలేదు. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపో లైవ్ మాత్రం రిజిస్టర్ అయ్యాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీలు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేశాయి. వాటికి ఆమోదం తెలిపే ప్రక్రియ నడుస్తోంది. ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధం వల్ల చదువు కోసమో, సంపాదన కోసమో విదేశాల్లో ఉంటున్న 70 లక్షల మంది నేపాలీ యువత స్వదేశంలో కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో సంభాషించే అవకాశం కోల్పోతారు. ప్రభుత్వ నిషేధం భావప్రకటక, పత్రికా స్వేచ్ఛకు భంగకరమనీ, రాజ్యాంగ భరోసా ఇచ్చిన సమాచార హక్కునూ కాలరాస్తోందని నేపాల్ పాత్రికేయుల సమాఖ్య విమర్శించింది.

## స్థానికుల భుజాలపై ఎక్కి ఎంపి వరద ప్రాంతాల పర్యటన!

**కతిహార్(బీహార్), సెప్టెంబరు 9:** కుండపోత వర్షాలతో బీహార్‌లోని కతిహార్‌జిల్లా అతలా కుతలమైంది. ఎడతెగని వర్షాలవల్ల అక్కడి లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ తారీఖ్ అన్వర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం వివాదాస్పదమైంది. ఎంపీ వరద నీటిలో దిగకపోవడంతో గ్రామస్థులు వీపులపై మోసుకెళ్లిన విడియోలు వైరల్ అయి రాజకీయ పార్టీలకువిమర్శనాస్త్రాలు లభించాయి. అయితే ఆ విమర్శలను కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. ఎంపీకి అస్వస్థతగా ఉండటంతో గ్రామస్థులు మోసుకెళ్లారని వ్యాఖ్యానించింది. తారీఖ్ అన్వర్ కతిహార్ ఎంపీగా వ్యవహరిస్తున్నారు. వరదలు రావడంతో పరిస్థితిని పరిశీలించేందుకు రెండ్రోజులపాటు ఆయన తన నియోజకవర్గంలో పర్యటించారు. అందుకోసం పలు రకాల రవాణా సౌకర్యాలను వినియోగించారు. ట్రాక్టర్, పడవలో వెళ్లి వరద బాధితులను కలిశారు. ఈ సందర్భంగా ఓ చోట బురదగా ఉండటంతో గ్రామస్థులు ఆయనను వీపులపై మోసుకెళ్లారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. ఈ వీడియోపై కతిహార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ యాదవ్ స్పందించారు. ఎంపీ అన్వర్‌కు ఆరోగ్యం బాగాలేదు కాబట్టే గ్రామస్థులు మోసుకెళ్లారనిచెప్పారు. తాము ట్రాక్టర్, బోటు, బైకులపై గ్రామాల్లో పర్యటించామని తెలిపారు. ఒకచోట బురద కారణంగా తాము ప్రయాణిస్తున్న ట్రక్ నిలిచిపోయిందని, అక్కడి నుంచి



## రష్యాపై రెండోదశ ఆంక్షలు విధించేందుకు మేం రెడీ

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. క్రెమ్లిన్ నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై రెండో దశ ఆంక్షల ప్రభావం పడనున్నట్లు వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రష్యా నిన్న భీకర దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో కీవ్‌లోని కీలకమైన ప్రభుత్వ సముదాయాన్ని మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈ దాడి తర్వాత ట్రంప్ నుంచి రెండో దశ ఆంక్షల ప్రకటన వెలువడింది. రష్యా దాడి నేపథ్యంలో వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు ట్రంప్‌కు పలు పశ్నలు సంధించారు. రష్యా లేదా చమురు కొనుగోలు చేసే దేశాలపై చర్యలు తీసుకుంటారా అని అధ్యక్షుడిని ప్రశ్నించారు. దీనికి 'అవును, అందుకు సిద్ధంగా ఉన్నాం' అంటూ ట్రంప్ సమాధానమిచ్చారు. యుద్ధం ఆపి, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు వచ్చేలా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి తెచ్చే వ్యూహంలో భాగంగా, ఆ దేశం నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్న దేశాలపై మరోసారి సుంకాలతో పాటు ఆంక్షలను విధించాలని వాషింగ్టన్, దాని యూరోపియన్ మిత్ర దేశాలు యోచిస్తున్నట్టు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా, యూరోపియన్ యూనియన్లు జోక్యంచేసుకుని రష్యన్ చమురు కొనుగోలుచేసే దేశాలపై ఆంక్షలు, టారిఫ్‌లు విధించగలిగితే రష్యన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోవడమే కాక, అది రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలకు తీసుకువస్తుందని ఆయన అన్నారు.

## తేజస్వి భార్య ఒక జెర్సీ ఆవులాంటిది!

### సొంతపార్టీ ఎమ్మెల్యే రాజ్ వల్లభ్ యాదవ్ విమర్శలు

**పాట్నా, సెప్టెంబరు 9:** బీహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) మాజీ ఎమ్మెల్యే రాజ్ బల్లభ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీని ఉద్దేశించి ఆయనచేసిన జెర్సీ ఆవు అని చేసిన వ్యాఖ్య రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. నార్దిగంజ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాజ్ బల్లభ్ మాట్లాడుతూ తేజస్వి యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. తేజస్వి యాదవ్ మన కులం అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటే బాగుండేది. సమాజంలోని ఓ బిడ్డకు మేలు జరిగేది. కానీ ఆయన హర్యానాపంజాబ్ నుంచి ఎవరో ఒకరిని తీసుకొచ్చారు, ఆమె ఓ జెర్సీ ఆవులా ఉందఅని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆర్జేడీ మహిళావిభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవాడాలో జిల్లా ఆర్జేడీ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుసింగ్ నేతృత్వంలో నిరసన చేపట్టారు. సద్భావనా చౌక్ వద్ద రాజ్ బల్లభ్ యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రేణు సింగ్ మాట్లాడుతూ.. తేజస్వి భార్య రాజశ్రీని జెర్సీ ఆవు అని పిలవడం ద్వారా రాజ్ బల్లభ్ యాదవ్ కేవలం ఆమెను మాత్రమే కాదు, యావత్ మహిళా లోకాన్నే అవమానించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం అని హెచ్చరించారు. మహిళల పట్ల అవమానాలను భారతదేశం సహించదంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. గతంలో ఆర్జేడీలో ఉన్న రాజ్ బల్లభ్ యాదవ్‌కు వివాదాస్పద చరిత్ర ఉంది. 2016లో బాలికపై అత్యాచారం కేసులో ఆయన జైలుకు వెళ్లారు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించారు. అయితే, ఇటీవలే పట్నా హైకోర్టు ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది.

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో అదానీ 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ విద్యుత్ రంగంలో ముఖ్యంగా పునరుత్పాదక శక్తి, ఉత్పత్తి, పంపిణీలో 2032 వరకు దాదాపు 60 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 14.2 గిగావాట్లనుంచి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 50 గిగా వాట్లకు పెంచడానికి 2030 నాటికి గ్రూప్ 21 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్లాన్ చేస్తోందని పెట్టుబడిదారుల ప్రజెంటేషన్‌లో అదానీ పవర్ తెలిపింది. అదానీ గ్రూప్‌లో భాగమైన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ యుటిలిటీస్కేల్ గ్రిడ్‌కనెక్ట్ చేయబడిన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తుంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ ద్వారా ట్రాన్స్‌మిషన్, పంపిణీ సామర్థ్యాలను నిర్మించడంలో ఈ గ్రూప్ 17 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. పవర్ డొమైన్‌లోని వివిధకోణాల్లో అంటే పవర్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, స్మార్ట్ మీటరింగ్, కూలింగ్ సొల్యూషన్స్‌లో ఉనికిని కలిగి ఉన్న ఒక బహుళ సంస్థ. ఈ ఏడాది మార్చి 31 నాటికి 19,200 కి.మీ.గా ఉన్న భారతదేశపు పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి, 2030 ఆర్థిక సంవత్సరం నాటికి 30,000 కి.మీ.ల ట్రాన్స్‌మిషన్ లైన్లను ఏర్పాటు చేయాలని కంపెనీ చూస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో 17.6 బిజూగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 41.9 గిగా వాట్లకు పెంచుకునేందుకు, 2032 ఆర్థిక సంవత్సరంనాటికి అదానీ పవర్‌ద్వారా 22 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని గ్రూప్ చూస్తోంది. అదానీ పవర్ భారతదేశంలో అతి పెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు, ఇది గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, తమిళనాడులలో విస్తరించిఉన్న సామర్థ్యాలతో, గుజరాత్‌లో 40 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కలిగిఉంది. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యుత్ మార్కెట్లలో ఒకటిఅని అదానీగ్రూప్ తెలిపింది. ఇక్కడ మొత్తం స్థాపిత సామర్థం 11 శాతం వృది ఉంటుందని, 2025లో 475 గిగావాట్లనుండి 2032నాటికి 1,000గిగావాట్లకి చేరుకుంటుందని అంచనా.

## అమెరికా స్టోర్లలో దేశం పరువుతీస్తున్న భారత్ మహిళలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 9:** అమెరికాలోని ప్రముఖ 'టార్గెట్' సూపర్ మార్కెట్లలో భారతీయ మహిళలు షాప్‌లిఫ్టింగ్ చేస్తూ పట్టుబడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. పోలీసుల బాడీక్యామ్‌లలో రికార్డయిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ సందర్భంలో భారత్‌లో దొంగతనాలు చేయడానికి అనుమతి ఉందా అని ఓ పోలీస్ అధికారి అడిగిన ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఇల్లినాయిస్‌లోని ఓ టార్గెట్ స్టోర్‌లో సుమారు రూ. 1.1 లక్షల విలువైన సరుకులతో ఓ భారతీయ మహిళ పట్టుబడింది. ఆమె ఏడు గంటలకు పైగా స్టోర్‌లోనే గడిపి, చివరకు బిల్లుచెల్లించకుండా కార్ట్‌తో బయటకు వెళ్లేందుకు ప్రయత్నించింది. సిబ్బంది సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను ప్రశ్నించారు. ఆ సమయంలో ఆమె, నన్ను క్షమించండి. నేను ఈ దేశానికి చెందినదాన్ని కాదు. ఇక్కడ ఉండనని వేడుకుంది. దీనికి స్పందించిన ఓ అధికారి, అయితే భారత్‌లో దొంగతనాలు చేయొచ్చా నేనలా అనుకోవడం లేదు అని ఘాటుగా ప్రశ్నించారు. అనంతరం ఆమెకు బేడీలు వేసి స్టేషన్‌కు తరలించారు.

ఈ ఏడాది జనవరి 15న జరిగిన మరో ఘటనలో, గుజరాతీ మాట్లాడే మరో భారతీయ మహిళ ఇలాగే టార్గెట్ స్టోర్‌లో పట్టుబడింది. పోలీసుల విచారణ సమయంలో ఆమె తీవ్రంగా ఏడుస్తూ, ఉక్కిరిబిక్కిరైంది. దీంతో పోలీసులు ఆమెను శాంతపరిచే ప్రయత్నం చేశారు. తాను తీసుకున్న వస్తువులను తిరిగి అమ్ముకోవడానికి ఈ పని చేసినట్టు ఆమె అంగీకరించింది.

## బిజెపి ఎంపీ సోదరికీ తప్పని గృహహింస

### అత్తింటి వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు



**లక్నో, సెప్టెంబరు 9:** ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు గృహహింస తప్పడం లేదు. అత్తింటి వారి అకృత్యాలను నిలదీసినందుకు చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఎలాగైనా వదిలించుకోవాలని ఆమెను బజార్లోకి గుంజి అందరూ చూస్తుండగా కర్రలు, లాఠీలతో కొడుతున్నారు. గత కొన్ని నెలలు ఇది జరుగుతున్నా చుట్టుపక్కల వారు చోద్యం చూస్తున్నారే తప్ప అడ్డుకోలేకోకపోవడం గమనార్హం. వేధింపులు ఆగకపోవడంతో బాధితురాలు కేసు పెట్టడంతో వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ బిజెపి ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్ సోదరి రీనా రాజ్‌పుత్‌కు 17 ఏండ్ల క్రితం ఇటా జిల్లా రాణీ అవంతిబాయి నగర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఓ కూతురు ఉన్నది. అయితే గత కొంతకాలంగా రీనా రాజ్‌పుత్‌పై అత్తింటివారు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగా ఆమె స్నానం చేస్తుండగా మామ, బావ కలిసి రహస్యంగా వీడియో తీశారు. గుర్తించిన ఆమె వారిని ప్రశ్నించడంతో మామ ఆమెను తుపాకీతో కొట్టాడు. అతనినుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, తన బావమరిది వీధిలో ఇనుప రాడ్‌తో విచక్షణా రహితంగా కొట్టాడు. ఓపిక నశించిన ఆమె వారి అకృత్యాలను నిలదీయడంతో ఆగ్రహించిన మామ ఇంట్లో నుంచి బయటకు గుంజుకొచ్చి కర్రతో తీవ్రంగా కొట్టారు. దీంతో ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించారు. లాఠీలు, కర్రలతో తరచూ కొడుతున్నారని, తన కూతురిని కూడా హింసించారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి హానీ జరగకుండా చూడాలని అధికారులను కోరారు. కాగా, బాధితురాలు అధికార పార్టీకి చెందిన ఎంపీ కావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.

## భారత్ వంటి దేశాలపై ఆంక్షలు అవసరమే

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, సెప్టెంబరు 9:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. మాస్కో-కీవ్ మధ్య సంధి కుదిర్చేందుకు భారత్ దౌత్య యత్నాలు చేస్తున్నా ఆయన నుంచి ఇటువంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'రష్యాతో వ్యాపార లావాదేవీలు చేస్తున్న దేశాలపై టారిఫ్‌లు విధించడం సరైన చర్యే' అని పేర్కొన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ తియాంజెన్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అలాస్కాలో ట్రంప్-పుతిన్ చర్చలు విఫలమైన నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రకటన వెలువడటం గమనార్హం. నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హాస్సెట్ మాస్కోపై మరిన్ని సరికొత్త ఆంక్షలు విధిస్తారని వెల్లడించారు. 'ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో సహకరించే వారిపై ఆంక్షలు అమలయ్యేలా చూసే బాధ్యత మాదే. ఉదాహరణకు భారత్ ఇంకా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఆంక్షల స్థాయి.. వాటిని విధించిన సమయంపై ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా మాట్లాడుకొంటారు' అని పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించాలని భారత్ కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోడీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెల రెండో వారంలో పుతిన్‌తో భేటీకి ముందు ఉక్రెయిన్ అధినేతతో మాట్లాడారు. 'ఉక్రెయిన్‌కు సంబంధించి ఇటీవలి పరిణామాలపై జెలెన్‌స్కీతో మాట్లాడి, ఆయన అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించడంపై భారత్ స్థిరమైన వైఖరి గురించి తెలియజేశారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉంది' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. తామిద్దరం కీలక అంశాలపై వివరంగా చర్చించినట్లు జెలెన్‌స్కీ సైతం పేర్కొన్నారు. అయినా ఆయన నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### ముంబయి బీచ్‌లో అక్షయ్, సిఎం భార్య క్లీన్ అండ్‌గ్రీన్



**ముంబయి, సెప్టెంబరు 9:** గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని సముద్ర తీరాలు చెత్తతో నిండిపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవీస్ స్వయంగా చెత్తను తొలగించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఈ క్లీన్ అండ్‌గ్రీన్ వీడియో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మహారాష్ట్రలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ ఉత్సవాల అనంతరం, ముఖ్యంగా అనంత చతుర్దశి రోజున, జుహు, గిర్గావ్ వంటి ప్రధాన బీచ్‌లలో నిమజ్జనం పెద్ద ఎత్తున జరుగుతుంది. దీనివల్ల విగ్రహాల అవశేషాలు, పూలు, ఇతర పూజా సామగ్రితో తీర ప్రాంతాలు కలుషితమవుతాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు దివ్య ఫౌండేషన్, బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కలిసి జుహు బీచ్‌లో ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ క్లీనింగ్ డ్రైవ్‌లో అక్షయ్ కుమార్, అమృత ఫడ్నవీస్‌తో పాటు బిఎంసీ కమిషనర్ డాక్టర్ భూషణ్ గగ్రాని కూడా పాల్గొన్నారు.

### భారత్‌లో పర్యటిస్తున్న ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు బెజలెల్ స్మోట్రిచ్ భారత్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. రెండు దేశాల మధ్య కొంత కాలం నుంచి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి భారత పర్యటన సందర్భంగా భారత్‌ఇజ్రాయెల్ 'ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై సంతకం చేసే అవకాశం ఉంది. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు పడనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పర్యటనలో భాగంగా స్మోట్రిచ్ గాంధీనగర్‌లోని భారతదేశ ప్రపంచ ఆర్థికసేవల కేంద్రాన్ని సైతం సందర్శించనున్నారు. బెజలెల్ స్మోట్రిచ్,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో భేటీ కానున్నట్లు అధికారులు చెప్పారు.

### ట్రంప్ ఆనాటి తీరును ఎన్నటికీ మరువలేం: శశిథరూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో సంబంధాలపై సానుకూలంగా మాట్లాడటం, ప్రధాని నరేంద్రమోడీ వెంటనే స్పందించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ త్వరగానే స్పందించినప్పటికీ రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయని అన్నారు. భారత్ విషయంలో ట్రంప్ తన స్వరాన్ని తగ్గించడాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని థరూర్ చెప్పారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే ట్రంప్‌వల్ల కలిగిన బాధను, అవమానాన్ని త్వరగా మర్చి పోలేమని అన్నారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయని తెలిపారు. ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తని థరూర్ అభివర్ణించారు. 'ప్రధాని నరేంద్రమోడీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు.

### సల్మాన్‌ఖాన్ ఒక గూండా : అభినవ్ కశ్యప్

**ముంబయి, సెప్టెంబరు 9:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌పై దబాంగ్ చిత్ర దర్శకుడు అభినవ్ కశ్యప్ సంచలన ఆరోపణలు చేశారు. సల్మాన్ ఖాన్ ఒక గూండా అని, అతడో చెడ్డ వ్యక్తి అని తీవ్ర వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభినవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సల్మాన్‌కు నటనపై ఏమాత్రం ఆసక్తి లేదు. గత 25 ఏళ్లుగా అదే పరిస్థితి. షూటింగ్‌కు వచ్చి మనకు ఏదో మేలు చేస్తున్నట్టు ప్రవర్తిస్తాడు. నటన కంటే ఒక సెలబ్రిటీగా వచ్చే పవర్‌ను ఎంజాయ్ చేయడానికే ఎక్కువ ఇష్టపడతాడు. అతడు ఒక గూండా. దబాంగ్ సినిమాకు ముందు ఈ విషయం నాకు తెలియదు. సల్మాన్ ఒక మర్యాద లేని, చెడ్డ మనిషి అని తీవ్రంగా విమర్శించారు. సల్మాన్ కుటుంబంపైనా ఆయన ఆరోపణలు చేశారు.

# నేషనల్ ఏరోబిక్స్ 2025-పోటీలకు వి.పి. సిద్ధార్థ విద్యార్థులు



విజయవాడ, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):

ద్రోణ అకాడమీ (మహారాష్ట్ర) వారిచే షిర్డీ లో నిర్వహింపబడుతున్న సీబీఎస్సీ నేషనల్ ఎరోబిక్స్ పోటీలు ఈ నెల 10 నుండి 14 వరకు జరగనున్నాయి. ఈ పోటీలలో వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొనున్నారు. కోచ్ ఐశ్వర్య, మేనేజర లక్ష్మీ కనకదుర్గ తో ఈ జాతీయ పోటీలకు హాజరు కావడానికి 9వ తారీఖున బయలుదేరుతున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ, ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి అభినందనలు తెలిపారు.

# సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలి

- పీజీఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 119 అర్జీలు: కలెక్టర్ జి.లక్ష్మీశ



విజయవాడ, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 119 అర్జీలు వచ్చాయి. పోలీస్ శాఖకు సంబంధించి 24, రెవెన్యూ 18, విజయవాడ నగరపాలక సంస్థ 18, డీఆర్‌డీఏ 8, విభిన్న ప్రతిభావంతులు 7, పంచాయతీరాజ్ 7, విద్యాశాఖ 5, పౌర సరఫరాలు 4, వైద్యం 3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 3, డీసీవో 2, మార్కెటింగ్ 2, సాంఘిక సంక్షేమం 2, సర్వే 2, రవాణా శాఖకు సంబంధించి రెండు అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, విద్యుత్, ఏపీఐడీసీ, ఏపీఎస్ఆర్టీసీ, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్, డ్వామా, ఎండోమెంట్, సాంకేతిక విద్య, కార్మిక, బ్యాంకింగ్ సేవలు, మైనారిటీ, కాలుష్య నియంత్రణ శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిరోజూ కొంత సమయాన్ని పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి కేటాయించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వచేసినా చర్యలు తప్పవు

- ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువుల అమ్మకాలు చేయాలి
- దుకాణాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి
- యూరియా వినియోగంపైనా అవగాహన కల్పించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):



రైతులకు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందించాలని, అధికార యంత్రాంగానికి సహాయసహకారాలు అందిస్తూ అన్నదాతలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఎరువుల డీలర్లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎరువల డీలర్లతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు ఎరువుల విక్రయాలు జరగాలని.. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాలకు వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని.. నీడ సౌకర్యంతో పాటు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. అవసరానికి మించి యూరియాను వినియోగించకుండా అన్నదాతలకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా ప్రయోజనాల గురించి కూడా అవగాహన కల్పించి, వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. వివిధ రకాల పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందని.. ఎరువుల విషయంలో డీలర్లు సహకరించి రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ఎరువులకు సంబంధించి అమ్మకాలు, నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎరువుల పంపిణీ వ్యవస్థను కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని.. ఈ కేంద్రానికి రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, మార్క్‌ఫెడ్ డీఎం నాగమల్లిక, వివిధ కంపెనీల డీలర్లు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయండి

- విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంతో మానవ మనుగడే ప్రశ్నార్థకం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):




విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రశ్నార్థకం కానుందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేసి కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిర్మూలించేందుకు చేపట్టిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, ప్లాస్టిక్ స్పూన్లు, ప్లాస్టిక్ ట్రేలు, ఆహ్వాన కార్డులు, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందమున్న ప్లాస్టిక్, పివిసి బ్యానర్లు వంటి వాటి పై ఉన్న నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అమ్మకాలు, వినియోగం నిర్వహించే వారిపై జరిమానాలు విధించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులు నార, గుడ్డ, పేపర్‌తో తయారుచేసిన వస్తువులను వినియోగించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దన్నారు. ప్రతినెలా ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కంప్యూటర్, ల్యాప్‌టాప్, ప్రింటర్, ఫ్యాక్స్, సెల్‌ఫోన్, ల్యాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవీ, డీవీడీ, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, ఫ్యాన్లు, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికీ పెరుగుతుందన్నారు. ఒక్క విజయవాడ నగరంలో సంవత్సరానికి 700 టన్నులకు పైగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువుల్లో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాల్లో కలవడం వల్ల తీవ్ర కాలుష్యమవుతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కేన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి అనేక వ్యాధుల బారినపడే ప్రమాదముందన్నారు. ఓ చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారితీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఉండే రసాయ న పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ద్వారా చేపట్టిన ఈ -వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కాలుష్య నియంత్రణ అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి పి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఇతివృత్తాలే కథలకు ప్రేరణ



కథా రచనలో మొదటి బహుమతి కే. దివ్య సెకండ్ బిఎస్సి కంప్యూటర్స్



రెండవ బహుమతి ఎం.ఝాన్సీలక్ష్మి

విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):

సమాజంలో మన చుట్టుపక్కల జరిగే సంఘటనలు, ఇతివృత్తాలే కథా రచనకు అవసరమైన ప్రేరణ అందిస్తాయని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు కథా రచన పోటీల బహుమతి ప్రదానోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కథలను సమాజ ప్రతిబింబాలుగా వర్ణించారు. చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా, నేర్పుగా చెప్పటం కథకు ఆదరణ తీసుకువస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్ మాట్లాడుతూ ప్రముఖ కథా రచనలను విద్యార్థులు అధ్యయనం చెయ్యాలని, వివిధ రచనా రీతులను విమర్శనా పూర్వకంగా పరిశీలించాలని సూచించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ మొత్తం 52 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. కె.దివ్య (బి.ఎస్సీ సెకండ్ ఇయర్), ఎం.ఝాన్సీలక్ష్మి (ఎస్ ఆర్ ఎస్ వి బీఈడీ కాలేజీ), ఎం. లక్ష్మీ ప్రసన్న (బి.ఎస్సీ థర్డ్ ఇయర్) వరుసగా ప్రథమ, ద్వితీయ, బహుమతులు గెలుచుకున్నారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి.పవన్ కుమార్ రెడ్డి, ప్రఖ్య నాగరేఖ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

- అత్యంత పారదర్శకంగా ఎరువుల సరఫరా
- క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్న అధికారులు
- వదంతులు నమ్మొద్దు.. కంట్రోల్ రూమ్ ద్వారా వాస్తవ సమాచారం పొందొచ్చు
- విజయవంతంగా ఎరువులపై జన జాగృతి కార్యక్రమం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):



జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని. అత్యంత పారదర్శకంగా, ప్రణాళిక ప్రకారం అన్నదాతలకు అండగా నిలబడుతూ అవసరానికి తగ్గట్లు ఎరువులు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ తమ సమీపంలోని సొసైటీలో అందుబాటులో ఉన్న ఎరువులు, వచ్చే వారం రోజుల్లో కొత్తగా వచ్చే ఎరువులు, పంట దశను బట్టి ఎరువుల మోతాదు తదితర అంశాలతో పాటు నానో యూరియా ప్రయోజనాలను కూడా ఇంటింటికీ వెళ్లి అధికారులు, సిబ్బంది వివరించినట్లు తెలిపారు. గతేడాది ఖరీఫ్‌తో పోల్చితే ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని, దీనికి తగ్గట్లు యూరియాకు కూడా డిమాండ్ పెరిగిందని, ఇటీవల వర్షాలు కూడా బాగా పడటం వల్ల ఒక్కసారిగా డిమాండ్ అధికమైందని వివరించారు. అయినా ఎక్కడా ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తోందని, ఆ సమాచారాన్ని రైతులకు అందిస్తూ పంపిణీ పరంగా సమస్యలు లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులతో కూడిన బృందాలు కూడా రైతులకు సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది ఒకేసారి వచ్చిన సందర్భంలో రైతులు లైన్లలో ఉండి క్రమశిక్షణతో యూరియా తీసుకోవడం జరుగుతోందని.. అయితే ఆ ఫొటోలు ఆధారంగా యూరియా లేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో వదంతులు సృష్టిస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. ఎరువులకు సంబంధించి వాస్తవ సమాచారాన్ని రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), పీఏసీఎస్‌లను సంప్రదించాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) నంబరులో సంప్రదించాలన్నారు. ఒకవేళ ఎరువులు మార్గమధ్యంలో ఉంటే టోకెన్లు ఇచ్చి.. ఎరువులు చేరుకోగానే అందించడం జరుగుతోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటుచేసిన ప్రకృతి సేద్యం ఉత్పత్తులు, సేంద్రియ ఎరువుల స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రైతులతో ముచ్చటించి సాగు విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించే ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆందోళన కార్యక్రమాల నోటీసు అందించిన ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక

## డైరెక్టర్ తో రెండుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన ఐక్యవేదిక ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని తెలిపిన డైరెక్టర్



**అమరావతి, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.25లక్షల గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు కోరుకుంటున్న అంశాల గురించి డైరెక్టర్ గారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళిన అంశాలలో ప్రధానంగా ఇంటింటికి తిరిగే విధుల నుండి విముక్తి కల్పించాలని,సచివాలయ ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని, సెలవు రోజుల్లో తప్పనిసరి విధులు లేకుండా చేయాలని తెలియజేయడం జరిగింది.అనంతరం ప్రధాన అంశాలైన నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం ద్వారా ఆరు సంవత్సరాల స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని,జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కల్పించాలని,పదోన్నతులు కల్పించాలని, బదిలీలలో పారదర్శకత కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని,దివ్యాంగ ఉద్యోగులకు క్షేత్ర స్థాయి విధుల నుండి విముక్తి కల్పించాలని,వార్డు విద్యా కార్యదర్శుల నుండి తొలగించిన విద్య అనే పదాన్ని తిరిగి కొనసాగించాలని, సంక్షేమ విద్యా సహాయకులు మరియు ఇంజనీరింగ్ సహాయకులకు పదోన్నతులు కల్పించాలని కోరడం జరిగింది. అన్నీ విషయాలపై చర్చించిన అనంతరం డైరెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని తద్వారా తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఐక్యవేదిక తరపున నిరసన కార్యక్రమాల గురించి పదిహేను రోజుల ముందస్తు సమాచారం తో నోటీసు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ ఎం.డి.జాని పాషా,సెక్రటరీ జనరల్ విప్పర్తి.నిఖిల్ కృష్ణ,కన్వీనర్ షేక్.అబ్దుల్.రజాఖ్,కో చైర్మన్లు బత్తుల. అంకమ్మరావు, యువషణ్ముఖ్, కె.ప్రభాకర్,వైస్ చైర్మన్లు డి.మధులత, యస్.మహాలక్ష్మి, జి.వి.శ్రీనివాస్,యస్.కె.మహబూబ్ బాషా,మరియు జాన్ క్రిస్టో ఫర్ పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



**గన్నవరం, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరంలో ఈరోజు సాయంత్రం గన్నవరం బాలోత్సవం పిల్లల సొసైటీ ఆధ్వర్యంలో ఒక పోర్టబుల్ మైక్ సెట్ ను సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ గన్నవరం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముచ్వల ప్రకాష్ కు అందజేయడమైనది. తదుపరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు డాక్టర్ టి సీతారాం హెడ్మాస్టర్ జడ్పీహెచ్ఎస్ వెల్దిపాడు, బండ పల్లి నాగరాజు ఎస్ జి టి ఎంపీపీ స్కూల్ రంగన్న గూడెం వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గన్నవరం బాలోత్సవం పిల్లల సొసైటీ అధ్యక్షుడు గన్నే వెంకట్రావు మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పుణ్య చారిటీస్ సెక్రటరీ జాస్తి , విజయభూషణ కుమార్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు మానవతా చైర్మన్ మడుపల్లి బాలకృష్ణమూర్తి మానవతా సెక్రటరీ వివి కృష్ణమోహన్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ ప్రముఖ అడ్వకేట్ అనుమోలు వెంకటేశ్వరరావు గన్నవరం రోటరీ క్లబ్ కార్యదర్శి జివి రవిబాబు గన్నవరం బాలోత్సవం కార్యదర్శి కర్రా వరప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగించబడింది.

# పెద్ద అవుటపల్లి గ్రామంలో ఘనంగా మరియ తల్లి జన్మదిన వేడుకలు





**పెద్ద అవుటపల్లి, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామంలో బ్రదర్ జోసెప్ తంబీ దేవాలయం నుంచి ఘనంగా మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు జరిగాయి. మరియ తల్లి జెండాను ఆవిష్కరించి తొమ్మిది రోజుల పాటు నవదిన ప్రార్థనలను దివ్యవలి పూజలు సమర్పించారు. సోమవారం రోజున మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు విచారణ ఫాదర్ రెక్టర్ జోసఫ్, సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫాదర్స్, మరియదళ సభ్యులు తెలిపారు. తరువాత ఫాదర్స్ కి మరియదళ సభ్యులు, సంఘ పెద్దలు, అంబేద్కర్ యూత్ సభ్యులు సన్మానం చేశారు. పెద్ద అవుటపల్లి పురవీధులలో టపాసులు కాల్చుతూ అంగరంగ వైభవంగా మరియమ్మ తల్లి తేరు ప్రదక్షణ జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, అంబేద్కర్ యూత్ సభ్యులు ఫోనుగుమటి భాస్కర్, బట్టు హృదయ రాజు, సాక జాకోబు,జక్రయ్య,సాక రాజు, సుధీర్, సాయి బాబు, బట్టు ప్రవీణ్, అభి, ప్రదీప్, మేఘ శ్యామ్, అశోక్, దొడ్ల శ్రీకాంత్, జగదీశ్, హేమంత్, వెంకటేష్, అనిల్, అభిషేక్, క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# గుర్రం జాషువా పురస్కారం ప్రధానం

## వందమంది కవులు కళాకారులకు ఘన సత్కారం



**విజయవాడ రూరల్ సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాసి ఉషారాణి, సీఈఓ యూ వి రత్నం, వారి ఆధ్వర్యంలో జాతీయ కవి సమ్మేళనం మరియు గుర్రం జాషువా ముందస్తు జయంతి వేడుకలు ఆదివారము పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరంలోని వైయస్సార్ మెమోరియల్ ప్రథమ శ్రేణి గ్రంథాలయం లో పండుగ వాతావరణంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమవరం శాసనస భ్యులు ఆంధ్రప్రదేశ్ పిఎసి చైర్మన్ పులపర్తి ఆంజ నేయులు (అంజిబాబు) హాజరయ్యారు ఈ కార్యక్రమంలో 100 మంది వివిధ రంగాలలో ప్రతిభ కనపరచిన కవులు, కళాకారులు, సాహితీ వేత్తలుతో, జాతీయ కవి సమ్మేళనం మరియు చిన్నారులు చేత నృత్య ప్రదర్శన,మరియు తెలుగు భాష మీద గీతాలు, గుర్రం జాషువా గారి సాహిత్యం మరియు పద్య ఆలాపన, చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉషోదయ ఫౌండేషన్ సీఈవో యు వి రత్నం మాట్లాడు తూ ప్రతి ఒక్కరిలోనూ ప్రతి రంగంలోనూ ప్రతిభ ఉంటుంది అని దాన్ని గుర్తించి రాష్ట్రంలోని కళాకా రులను, కళలను ప్రతిభావంతులను గుర్తించి సత్కరిం చటం మా ఉషోదయ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని శోకం నుంచి శ్లోకానికి ఎదిగిన వాల్మీకి వలె బాదాపూరిత మైన వేదనతో మానవ జీవితాన్ని వ్యాఖ్యానించి వాటి కటాక్ష వీక్షణాలకు కుల మతాలతో సంబంధం లేదని నిరూపించిన ఆధునిక ఆంధ్ర సాహిత్య కవి విశారదడు గుర్రం జాషువా అని ఆయన ముందస్తు జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు అనంతరం శాసనసభ్యులు పులపర్తి ఆంజనేయులు ఈ చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉషోదయ ఫౌండేషన్ సీఈవో,అధ్యక్షులు వారిని ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గం మరియు చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖం కోటేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దాయనా చంద్రజీ, ప్రోగ్రామ్ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, వెంకటేశ్వర్ రావ్, లైబ్రరేరి యన్ ప్రముఖ రచయిత నారాయణ స్వామి, ప్రిన్సి పాల్ సాహితీ వేత్త బి వి సత్యనారాయణ, పెద్దిరాజు, కోలాటి బి యస్ యన్ ల్ రిటైడ్ ఆఫీసర్ విభిన్న ప్రముఖుల సమక్షంలో పది జిల్లాల నుండి విచ్చేసిన కవులు కళాకారులను గుర్రం జాషువా పురస్కారం మరియు తెలుగు వెలుగు పురస్కారం మెమెంటో శాలువా సర్టిఫికెట్ తో ఘనంగా ఉషోదయ ఫౌండేషన్ నిర్వహకులు ఘనంగా సత్కరించడం జరిగింది.



# ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**మైలవరం, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా స్థానిక. నైమిసా ఫిజియోథెరపీ & రీహాబిలిటేషన్ సెంటర్,లో ఫిజియోథెరపిస్ట్ సిహెచ్ నాగరాజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఫిజియోథెరపీ అనేది మందులు లేకుండా వ్యాయామాలు, ఎలక్ట్రోథెరపీ, మాన్యువల్ టెక్నిక్స్ ద్వారా నొప్పి తగ్గించి, కీళ్ళ కదలికలు మెరుగుపరచి, మసిల్స్ బలం పెంచే వైద్యం అని ఇది ఆర్థరైటిస్, వెన్నునొప్పి, మోకాలి నొప్పి, శ్వాసకోశ మరియు గుండె సంబంధిత సమస్యల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది" అన్నారు. అలాగే పక్షవాతం (స్ట్రోక్) రోగులు, క్రీడాకారులు, వృద్ధులు ఫిజియోథెరపీ ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన శిబిరం నిర్వహించబడింది. అనేక మంది పాల్గొని ఉచిత చికిత్సను పొందారు.

# జ్వరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

## జిల్లా మలేరియా విభాగం అధికారి రామారావు,



**గన్నవరం, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో జ్వరాల రోగులను గుర్తించి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని జిల్లా మలేరియా అధికారి బి.రామారావు ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన తనిఖీ చేశారు. ఓపి విభాగంలో ఉన్న రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను కలిసి వారికి అందుతున్న వైద్యమూ, ఆరోగ్య పరిస్థితిని గమనించారు. విష జ్వరాలు రావడంతో వార్డుల్లో పెట్టి తగిన చికిత్సలు చేస్తున్నామని డాక్టర్ సల్మా ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రాన్ని, ఇంజక్షన్లు చేసే విభాగాన్ని, మందుల విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం గన్నవరం, పెదవుటపల్లి, ఆత్కూరు ఆసుపత్రుల్లోని వైద్యులు, సిబ్బందితో గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులపై సమీక్షించారు. డ్రైనేజీ, దోమల సమస్య నూ అడిగి తెలుసుకున్నారు. ముస్తా బాధ పిహెచ్ సి పరిధిలో సాధారణ జ్వరాలతో తీవ్రంగా బాధపడుతున్న వారిని గుర్తించామని, ఆత్కూరు పిహెచ్ సి పరిధిలోనూ,, పెద్ద అవుటపల్లి పీహెచ్ సి పరిధిలోనూ సాధారణ ద్వారా రోగులను గుర్తించి వారికి వైద్య సేవలు అందిస్తున్నట్లు సంబంధిత డాక్టర్లు రామారావు దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య కార్య కర్తలు సమన్వయం చేసుకొని గ్రామాల్లో పారిశుద్ధ్య నియంత్రణ, దోమల నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్, పైపుల్లో లీకు లు ఉంటే పరిశీలించి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. ముఖ్యంగా మలే రియా, డెంగ్యూ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఇ ప్పటివరకు గన్నవరం, ఉంగుటూరుపరిధిలో డెంగ్యూ కేసులు నమోదు కాలేదన్నారు.



# రైతులకు అందుబాటులో యూరియా: ఏ ఓ సూరిబాబు

**జి కొండూరు, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

జి కొండూరు మండలంలోని రైతులకు ఉన్నట్లు ఎస్ఐ శాఖ అధికారి సిహెచ్ సూరిబాబు తెలిపారు. జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు సహకార సొసైటీలో 10టన్నులు, జి.కొండూరు సహకార సొసైటీలో 15టన్నులు, గ్రోమోర్‌లో 5 టన్నులు, కుంటముక్కల సహకార సొసైటీలో 10టన్నులు, వెలగలేరు సహకార సొసైటీలో 5 టన్నులు, కవులూరులో సహకార సొసైటీలో 30 టన్నులు యూరియా పంపిణీ సోమవారం జరిగింది. అదేవిధంగా వెలగలేరు సహకార సొసైటీలో 20 టన్నులు, గ్రోమోర్‌లో 20 టన్నులు, కుంటముక్కల సహకార సొసైటీలో 25 టన్నులు, గంగినేని సహకార సొసైటీలో 11టన్నులు మంగళ వారంపంపిణీ చేసేందుకు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో "సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ పై అవగాహన సదస్సు



**మైలవరం, సెప్టెంబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాల వారి ఆధ్వర్యంలో "సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ అనే అంశం పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి డా. యమ్ .వేణు, ప్రిన్సిపాల్, విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, డా. పి.రవీంద్ర బాబు, మాజీ ప్రిన్సిపాల్, శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల, డా.వై.అశోక్ కుమార్ రెడ్డి ఎన్.బి.కే.ఆర్.ఐ.ఎస్.టీ మరియు ఏ.సాయి కుమార్ ఏం.ఎల్.ఆర్.ఐ.టీ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డా.యమ్ .వేణు చైర్మన్ ఎస్ ఏ ఈ, సదరన్ సెక్షన్ అమరావతి డివిజన్ ప్రసంగిస్తూ ఎస్ ఏ ఈ లో ఉన్న పోటీ పరిక్షలు, వివిధ రకాల కార్ల తయారీ, పోటీలు, అందులో అంది పుచ్చుకోవాల్సిన పరిజ్ఞానం గురించి వివరించారు. డా.పి.రవీంద్ర బాబు మాజీ చైర్మన్ ఎస్ ఏ ఈ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు అందరూ కచ్చితంగా ప్రొఫెషనల్ బాడీ సోసిటీ మెంబర్ షిప్ కలిగి ఉండాలని, దాని వలన బయటి ఇంజనీరింగ్ పరిజ్ఞానము గురించి తెలుసుకోగలుగుతారని తెలిపారు . డా.వై.అశోక్ కుమార్ రెడ్డి సెక్రటరీ, ఎస్ ఏ ఈ అమరావతి డివిజన్ మాట్లాడుతూ విద్యార్థులు , అధ్యాపకులు అందరూ ఎస్ ఏ ఈ మెంబెర్ షిప్ తీసుకొని అందులో ఉండే వివిధ పోటీలలో పాల్గొంటే బహుమతులు మరియు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటా యని తెలిపారు ఏ.సాయి కుమార్ మాట్లాడుతూ డ్రోన్ పరిజానం, దానిని ఆటోమో టివ్ ఇంజనీర్స్ ఎలా వాడుతున్నారో విశదీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్ ఆర్&డి డా.ఎస్.పిచ్చి రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డా. యమ్ .బి. ఎస్ .శ్రీకర్ రెడ్డి, ఏరోస్పేస్ విభాగాధిపతి డా.పి. లోవరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా. పి .రవీంద్ర కుమార్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు.

# నేడు విశ్వనాథ జయంత్యుత్సవం

**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):**

తెలుగులో మొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థానకవి 'కవి సమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ 130వ జయంతి ఉత్సవాన్ని తమ కళాశాల తెలుగు విభాగం, సంస్కార భారతి సంయుక్త నిర్వహణలో బుధవారం నిర్వహించనున్నట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల, పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, కాశీకవి డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ కు విశ్వనాథ సాహితీ పురస్కారం అందించి సత్కరిస్తామన్నారు. ఉదయం గం.8లకు లెనిన్ సెంటర్లోని విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి నివాళి అర్పిస్తామని పేర్కొన్నారు.

## గర్భిణీస్త్రీలు పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి



○ గంగానమ్మపేట,యుపిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ )** తెనాలి గంగానమ్మపేట పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రతి నెల 9వ తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేసి, పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములను తీసుకున్నచో ఆరోగ్యవంతమైన చిన్నారులకు జన్మనివ్వవచ్చని వైద్యాధికారిణిడాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి తెలిపారు. రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న గర్భిణీలకు రక్తహీనతను నివారించుటకు తీసుకొనవలసిన ఆహార పదార్థములను గూర్చి వివరించడం జరిగినది. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు జరిగే విధంగా అందరూ మానసికంగా నిర్దేశించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఝాన్సీ , గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## గుంటూరు నగరాభివృద్ధికి ప్రజలు ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** నగర ప్రజలు తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరంలోని వెంకటరామా పౌల్ట్రీస్ మరియు వైష్ణవి కాంప్లెక్స్ వారు వారి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి ఆస్తి పన్ను చెక్కులను కమిషనర్ పులి శ్రీనివాసులు గారికి ఆయన ఛాంబర్‌లో అందజేశారు. వెంకటరామా పౌల్ట్రీస్ వారి ఆస్తి పన్ను రూ. 25,21,397, వైష్ణవి కాంప్లెక్స్ వారి ప్రాపర్టీ పన్ను రూ. 13,42,143 విలువగల చెక్కుల ద్వారా చెల్లించబడిందని కమిషనర్ తెలిపారు. నగర ప్రజలు ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ చార్జీలు సకాలంలో చెల్లించడం ద్వారా నగరానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో సహకరించగలమని అన్నారు.

అంతేకాక, రెవిన్యూ విభాగం అధికారులు ఆర్.ఓలు, ఆర్.ఐలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మొండి బకాయిలను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఖాజావలి, వెంకటరామా పౌల్ట్రీస్ ప్రతినిధి శివ సత్యనారాయణ, వైష్ణవి కాంప్లెక్స్ ప్రతినిధులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 14న సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నల్గొండ లోక్ సభ సభ్యునిగా కృషి చేసిన మహనీయులు కీ.శే. సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభ ఈనెల 14వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు గుంటూరులోని వేములపల్లి శ్రీకృష్ణహాలు, సిపిఐ కార్యాలయంలో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్మరణ సభలో తెలుగుదేశం పార్టీ లోక్ సభ పక్షనేత, నరసరావు పేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, అవనిగడ్డ శాసనసభ్యులు, జనసేన పార్టీ సీనియర్ నేత మండలి బుద్ధ ప్రసాద్, మాజీ మంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ శాసనసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ వలీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు లతోపాటు వివిధ ప్రజాసంఘాల నేతలు ప్రసంగించి నివాళులు అర్పిస్తారు. జీవితాంతం తాను నమ్మిన భావజాలానికి అనుగుణంగా కృషి చేసిన కీఎశేఎం సురవరం సుధాకర రెడ్డికి నివాళులు అర్పించడానికి వామపక్ష వాదులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సంస్మరణ సభను జయప్రదం చేయవలసిందిగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రోగులకు సేవ అదృష్టంగా భావించాలి : ఎమ్మెల్యే నసీర్

○ వైద్యుల నిబద్ధతతో పని చేయాలి

○ ప్రిస్క్రిప్షన్ లో అన్ని వివరాలు ఉండాలి

○ కార్పొరేట్ కు దీటుగా జీజీహెచ్ అభివృద్ధి

○ గుంటూరు ప్రభుత్వాస్పత్రిని ఆక్మసింగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** రోగులకు మందులు ఎన్ని రోజులకు వాడుకోవాలనే విషయం ఓపీపై స్పష్టంగా రాయకపోతే ఎలా ? ఔషధం ఎక్కువ మోతాదులో తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి కదా ? రోగులను సేవ చేసే అదృష్టం వైద్యులకు మాత్రమే ఉంటుంది. వైద్య వృత్తిని బాధ్యతగా చేయాలి" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నగరంలోని గుంటూరు ప్రభుత్వాస్పత్రిని మంగళవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఓపీ కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ రోగులను పలకరించారు. ఎక్కడ నుంచి వచ్చారు ? అనారోగ్యం సమస్యలేంటి ? ఆస్పత్రిలో వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందులు ఇచ్చే గది వద్దకు వెళ్లి ప్రిస్క్రిప్షన్‌ను పరిశీలించారు. మందులు ఎన్ని రోజులకు వినియోగించాలనే విషయం లేకపోవడంతో సంబంధిత వైద్యులను పిలిచి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 1500 కోట్లతో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి చేపట్టారని చెప్పారు. జీజీహెచ్ లో ప్రతి రోజూ మూడు వేలకుపైగా ఓపీ ఉంటుందని, ప్రతి విభాగాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు. రోగులకు మంచి వైద్యమందేలా ప్రతినిత్యం కృషి చేస్తున్నామన్నారు.

### నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో

## ఉన్నత భారత్ అభియాన్ అవగాహన



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం సోమవారం ఇప్పటమ్ గ్రామంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మార్గదర్శకాల మేరకు, మున్సిపల్ సహకారంతో నిర్వహించారు.

కార్యక్రమాన్ని యూబీఏ సమన్వయంతో, NSS బృందం మద్దతుతో నిర్వహించారు. ప్రారంభంలో కోఆర్డినేటర్ డా. రేఖా నరేశ్ బాబు స్వాగత ప్రసంగం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ షేక్ అలీం బాషా, విద్యార్థులు చేపట్టే సర్వే ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాభివృద్ధికి పునాది అవ్వబోయే ఈ సర్వేలో నిజాయితీతో పని చేయాలని ఆయన సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నిర్మల జ్యోతి విద్యార్థులకు యూబీఏ లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో యువత పాత్రపై చైతన్యం కల్పించారు. అనంతరం ఆమె అతిథులను సన్మానించారు.

ఇప్పటమ్ గ్రామ అధ్యక్షుడు రత్తయ్య, మాజీ అధ్యక్షుడు పిచ్చయ్య, జనసేన గ్రామ అధ్యక్షుడు గాజుల రాంబాబు, బీజేపీ అధ్యక్షుడు సాదు నాగేశ్వరరావు కార్యక్రమానికి హాజరయ్యారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. గ్రామ కార్యదర్శి నందం బాల పరమేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్ మేడూరి రాజ్ కుమార్ విద్యార్థులకు సర్వే మార్గదర్శకాలు అందించారు.

డా. కె. నాగరాజు, డా. షేక్ ఫైజాన్ అలీ, జోజి బాబు, తేజ శ్రుతి వంటి అధ్యాపకులు పాల్గొన్నారు. స్టూడెంట్ కోఆర్డినేటర్స్ నాగేశ్వరరావు, కరుణాకర్, బిందు ప్రియాంక, బ్లెస్సీ, జీవన్ సాయి, తేజా వివేక్, హర్ష వర్ధన్ విద్యార్థి బృందాలను సమన్వయం చేశారు.

ఉదయం ఓరియంటేషన్, సర్వే మార్గదర్శకాలు ఇచ్చి, మధ్యాహ్నం ఫార్మ్-డి, బి. ఫార్మసీ విద్యార్థులు వాలంటీర్లుగా గ్రామంలో ఇంటింటికీ సర్వే నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ యూబీఏ కోఆర్డినేటర్ డా. నరేశ్ బాబు వోటు ఆఫ్ థాంక్స్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

○ మంగళగిరి నియోజకవర్గంలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు మంజూరు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నారా లోకేష్ చొరవతో మంజూరు చేశారు. టీడీపీ నేతలు వ్యక్తిగతంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు.

**టిడ్కోలో రూ.1,25,000 విలువైన ఎల్వోసీ చెక్కు**

మంగళగిరి పట్టణంలోని పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ ఏ1 బ్లాక్ కు చెందిన కొల్లూరు రాజ్యలక్ష్మికి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 1,25,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) మంజూరు అయింది. పట్టణ టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, కొల్లి శ్రీనివాసరావు, ఉప్పు మహేష్, కాకి మల్లికార్జున రావు, పి. రామకృష్ణ, చెన్నపట్నం సత్య, అవ్వారు సుబ్బారావు, బిట్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఈమని గ్రామంలో రూ.1,50,000 విలువైన ఎల్వోసీ**

దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన తులసి బాజి కి కూడా మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 1,50,000 విలువైన ఎల్వోసీ మంజూరు అయ్యింది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఎల్వోసీ అందజేసిన నాయకుల్లో కాసరనేని కృష్ణ, యడ్ల సాయికృష్ణ, పాలడుగు నాగేశ్వరరావు, కోటిపల్లి నర్సింహారావు తదితరులు ఉన్నారు.

**ఎర్రబాలెం గ్రామంలో చెక్కుల పంపిణీ**

మంగళగిరి నియోజకవర్గంలోని ఎర్రబాలెం గ్రామంలో టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇంటికి చేరుస్తూ అందజేశారు. చిమట వెంకటేష్ కు రూ. 3,56,300/- మరియు మక్కే లక్ష్మీ కి రూ. 1,38,788/- విలువైన చెక్కులు అందజేయబడినాయి. ఈ కార్యక్రమంలో ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, ఆకుల పానకాలరావు, గడదాసు రంగారావు, సాలి నరేష్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, కర్నాటి సత్యనారాయణ, తోట సురేష్, పంది శివ నాగప్రసాద్, మిరియాల సత్యనారాయణ, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

**నవులూరు గ్రామంలో రూ.5,00,000 విలువైన ఎల్వోసీ**

మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన కొత్తమాసు మౌనిక కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 5,00,000/- విలువైన ఎల్వోసీ మంజూరు అయింది. గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, కొత్త శ్రీనివాసరావు తదితరులు బాధిత కుటుంబానికి చెక్కులు అందజేసారు. ఎల్వోసీ చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అన్ని కుటుంబాలు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 28 సంవత్సరాల నిబద్ధతకు పార్టీ గుర్తింపు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** 28 సంవత్సరాలుగా భారతీయ జనతాపార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన వెలగలేటి గంగాధర్‌ను రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. బీజేపీ పార్టీకీ దశాబ్దాల తరబడి గంగాధర్ చేసిన సేవలను ప్రశంసిస్తూ భాజపా రాష్ట్ర పబ్లిసిటీ ,లిటరేచర్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో బ్రాడీపేట లోని కార్యాలయంలో మంగళవారం ఘనంగా అభినందన కార్యక్రమం జరిగింది . కార్యక్రమంలో రిటైర్డ్ ప్రాసిక్యూషన్స్ డిప్యూటీ డైరెక్టర్ పాతూరి మధుసూదనరావు, రిటైర్డ్ ఎక్సైజ్ ఏఈస్ జీ. నరసింహరావు, రియల్ ఎస్టేట్ అధినేత ఓరుగంటి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ స్త్రీ శిశు సంక్షేమశాఖ సూపరింటెండ్ వేములూరి ప్రసాద లింగం, పార్టీ నాయకులు ఈమని మాధవరెడ్డి, ప్రతాప ప్రసాద్, సాయి రాధాకృష్ణ, మారుతి గౌతమ్ పాల్గొన్నారు. పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ, గంగాధర్ పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా నిజాయితీగా పనిచేశారని, ఆయనకు భాజపా ఇచ్చిన గౌరవమే డైరెక్టర్ బాధ్యత అని తెలిపారు. ఆయన కార్పొరేషన్ అభివృద్ధికి, పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. గంగాధర్ మాట్లాడుతూ, తనకు ఈ పదవి రావటానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బత్తుల హరిదాసుకు అభినందనలు తెలిపిన నందం, జవ్వాది



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన బత్తుల హరిదాసును మంగళవారం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్ఎస్ భవన్ టిడిపి కార్యాలయంలో, పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హరిదాసుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, "బత్తుల హరిదాసు అనుభవం, నిబద్ధత, ప్రజాసేవా భావం ఈ నియామకానికి దోహదపడింది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆయన కృషి చేస్తారని మాకు విశ్వాసం ఉంది" అని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పనితీరు ఉన్న నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్య రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, క్రోసూరి రాజశేఖర్,కట్టెపోగు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో రైతులకు మేలు జరిగితే ... సీటెందుకు దింపారు



○ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖుద్దూస్

**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** రైతు పోరు అనే కార్యక్రమంతొ ప్రజల్లోకి వచ్చే అవకాశం కల్పించుకుని ఇస్త్రీ బట్ట నలక్కుండా రోడ్ షో చేయడం సిగ్గుచేటని, రైతులకు మీరు మేలు చేస్తే, పదకొండు సంఖ్యకే మిమ్మల్ని పరిమితం చేసి,సీటెందుకు దింపారని పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ ప్రశ్నించారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ, పట్టణ టిడిపి అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్ మాట్లాడుతు రైతుల గురించి వైసిపి నాయకులు, అన్నదాత పోరు అంటూ,మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలు రైతులను ఉద్ధరించి ఉంటే, ఎన్నికల్లో వైసిపిని, బంగాల కాతంలొ ఎందుకు కలిపారని ప్రశ్నించారు. రైతులకు అవసరమైన యూరియాను, కూటమి పాలకులు అందుబాటులోకి తెస్తున్న తీరును వివరించారు. రైతు నాయకులు ఈదర పూర్ణచంద్ మాట్లాడుతు యూరియా కుత్రిమ కొరతకు కారణం కూడా, కొంతమేర వైసిపి వారే అన్నారు. గత వైసిపి, పాలనలొ రైతుకు ప్రయోజన కరమైన అన్ని విభాలను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. రైతుల కష్టాన్ని గురించి పట్టించుకున్న ధాఖలా లేదని,నేడు యూరియా పేరుతొ, బయటకు వచ్చి, రైతులను ఉద్ధరించామని చెప్పడం విడ్డూరమనిఅన్నారు. వైసిపి పాలనలొ రైతులను మోసం చేసిన అంశాలను వివరించారు. వారు ఏర్పాటు చేసింది, రైతు బరోసా కేంద్రాలు కాదని, రైతు దగా కేంద్రాలని అన్నారు.

ఈ సమావేశంలొ రైతు నాయకులు కేసన కోటేశ్వరరావు,దేవినేని పాములు, పట్టణ తెలుగురైతు అధ్యక్షులు దేవినేని సురేష్,మంగమూరి హరిప్రసాద్, జొన్నాదుల మహేష్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మల్లవరపు విజయ్, గుమ్మడి ప్రసాద్, వెల్లంకి సాంబయ్య, పోతురాజు, ఆంజనేయులు, ముళ్ళపూడి వెంకట్, మైలా కోటేశ్వరరావు, జయరామ్, జిలానీ తదితరులున్నారు.

## నలిగిపోతున్న రైతు కన్నీరు పెడితే... కూటమి కోట కూలుతుంది



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్ )** ప్రకృతి వైపరీత్యం కారణంగా కరీఫ్ వరిసాగుకు మూడుసార్లు ఎదపెట్టిన రైతులను ఎరువుల కొరత వెంటాడుతుందని, నేడు రైతుకు అవసరమైన యూరియా సకాలంలొ ఇవ్వలేని కల్లబొల్లి మాటల ప్రభుత్వం , తీరుపై రైతుల పక్షాణ అన్నదాత పోరు చేపట్టామని, రైతులకోసం జగన్ చేపట్టిన పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే, యూరియ కొరత ఉండేది కాదని, రైతు కన్నీరు పెడితే, కూటమి కోట కూలిపోతుందని వైసిపి నాయకులు తీవ్ర స్థాయిలొ ఆందోళన బాటపట్టారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో, తెనాలి నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సారధ్యంలో మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. ఎల్ఐసి ఆఫీస్ సమీపంలో గల కళ్యాణమండపం సెంటర్ నుండి జోడెద్దుల బండ్లపై,ప్రదర్శనగా వైసిపి నాయకులు, పలు ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలతొ, సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.

రైతుల అవసరాలకు, సరిపడ యూరియ విడుదల చేయాలంటూ, పార్టీ శ్రేణులు, దారి పొడవునా,నినాదాలు చేశారు. సబ్ కలెక్టర్, అందుబాటులొ లేనందున, ఆమె ప్రతినిధిగా, కార్యాలయంలో ఉన్న,మండల తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణకు నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రదర్శనలొ పాల్గొన్న నాయకులు మీడియా తొ మాట్లాడారు. మంగళగిరి ఇంచార్జి వేమారెడ్డి, పొన్నూరు ఇంచార్జి అంబటి మురళి, ఎమ్మెల్సీలు ఎల్. అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు మహిళానాయకులు లక్ష్మీపార్వతి, యాంకర్ శ్యామల, తెనాలి నియోజక వర్గ సమన్వయ కర్త శివకుమార్ మీడియా ముఖంగా రైతు ఎదుర్కొంటున్న ఇంబ్బందులు, వివరిస్తూ, ప్రభుత్వ అసమర్ధతను ఏకరువు పెట్టారు. కూటమి ప్రభుత్వ అసమర్ధత వల్లే, రైతుల వ్యవసాయ అవసరాలకు, యూరియ కోసం పడిగాపులు పడే విధానం చూస్తున్నామని ఆరోపించారు. రైతు కన్నీరు పెడితె, కూటమి ప్రభుత్వం పతనమేనని అన్నారు. వీరమల్లు సినిమా ప్రచారం పై ఉన్న శ్రద్ధ, రైతులను ఆదుకోవడంలొ పాలకులకు లేదని ఎద్దేవ చేశారు.

జగన్ ముఖ్యమంత్రిగా ఐదేళ్ళ పాలనలొ, రైతుకు ఓ అడ్రస్ ఏర్పాటు చేసి, వారి వ్యవసాయ అవసరాలు, సకాలంలొ తీర్చారని, ఆర్ బి కె, కేంద్రాలకు, జగన్ అమలు చేసిన, విధానాన్ని, కూటమి ప్రభుత్వం కొనసాగించినా , ఈరోజు రైతులు యూరియా కోసం రోడ్డెకాల్సిన దుస్థితి ఏర్పడేది కదని అన్నారు. రైతుకు తక్షణం అవసరమైన యూరియ, ఇతర రసాయనిక ఎరువులు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలొ మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కొర్రా. యశోద, మండల పార్టీ అధ్యక్షులు చెన్నుబోయిన శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దేశు శ్రీనివాసరావు, నియోజకవర్గ, పార్టీలోని వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## యూరియా కొరత ఎక్కడుందో చెప్పండి



- నిర్దిష్టత లేకుండా విమర్శలు చేయడమే జగన్ పని
- వైసీపీ పనికిమాలిన పార్టీ
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ప్రజలే అంటున్నారు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** "రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కడా లేదు. సీఎం చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే పంపిం చింది. అసలు సమస్య లేకుండానే జగన్ విమర్శలు చేస్తున్నారు. అందుకే వైసీపీని పనికిమాలిన పార్టీ అంటున్నారు" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక రైలుపేటలో రూ. 23.80 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రైలుపేట ప్రాంతంలో స్థానిక కూటమి నేతల సహకారంతో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం ఏడాది కాలంలో సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని, అందుకే ప్రజలు నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల ఆర్థిక ప్రగతికి చేయూతనిచ్చామని అన్నారు. తాజాగా స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణంతో మహిళల ఆనందానికి అవధుల్లేవని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యమిస్తూనే అభివృద్ధిలో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతంలో ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, డివిజన్ అధ్యక్షులు మండవ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ పోతురాజు చంద్ర, సుబ్రహ్మణ్యం, ఫిరోజ్, బాజీ మాస్టర్, జీజ, గంటా కిరణ్, మహేష్, దుర్గ, అనిల్, కొనకళ్ళ సత్యం, వేదాంతం శ్రీనివాస్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ శ్రీరామమూర్తి త్యాగభావం స్ఫూర్తిదాయకం



- కిడ్నీదాత శ్రీరామ మూర్తిని సత్కరించిన దేవరపల్లి సురేష్

**పెదప్రోలు (జర్నలిస్ట్ ఫైల్):** 78 సంవత్సరాల వయసులో తన కుమార్తెకు కిడ్నీ దానం చేసి ఆమెకు పునర్జన్మ ఇచ్చిన రిటైర్డ్ టీచర్ పిఆర్టియు మాజీ రాష్ట్ర నేత అడవి శ్రీరామ మూర్తి పలువురికి స్ఫూర్తిగా నిలిచారని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. పెదప్రోలుకు చెందిన శ్రీరామమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న తనకుమార్తెకు రెండు కిడ్నీలు విఫలం అయి కిడ్నీ మార్పిడి చేయాల్సి రావడంతో ఆమెకు తన కిడ్నీని దానం చేసి ఆమెకు పునర్జన్మ ఇచ్చారు. మంగళవారం సురేష్ బాబు పెదప్రోలు లోని శ్రీరామమూర్తి నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ఆయనను శాలువా,పూలదండతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో తరిగిపోతున్న మానవ,కుటుంబాల సంబంధాలను మెరుగు పరిచేలా తన ఆరోగ్యం,వృధ్యాప్యాన్ని సైతం లెక్కచేయకుండా కిడ్నీ దానం చేసిన శ్రీరామమూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. భార్య మరణించటంతో పాటు పలు ఆరోగ్య సమస్యలు,ఇబ్బందులు ఉన్నప్పటికీ తన ప్రాణాన్నీ లెక్కచేయకుండా ధైర్యంగా కుమార్తెకు కిడ్నీని దానం చేసిన శ్రీరామమూర్తి త్యాగానికి ప్రతిరూపంగా నిలిచారన్నారు.

చిన్నపాటి సమస్యలకే కృగిపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి యువత శ్రీరామమూర్తి మనోధైర్యం,త్యాగాన్నీ ఆదర్శంగా మెరుగైన జీవన విధానాన్ని సాగించాలన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం పట్ల అవగాహన పెంచుకొని, అవయవదానం కొరకు చొరవ చూపి మానవ, సామాజిక, కుటుంబ సంబంధాలు బలపడేలా ప్రయత్నించాలని సురేష్ బాబు కోరారు.

## అన్నదాత పోరు విజయవంతం వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత పోరు విజయవంతమైందని, వైసిపి ఆధ్వర్యాన శాంతియుతంగా ర్యాలీలు జరిగాయని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 74 ఆర్‌డిఒ, సబ్ కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు జరిగాయన్నారు. వైసిపి రాష్ట్రస్థాయి నాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చారని, ర్యాలీలో పాల్గొంటే కేసులు పెడతామని హెచ్చరించారని తెలిపారు. అయినా లెక్క చేయకుండా రైతులు వేలాదిగా తరలివచ్చారని వివరించారు. రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు తొందరలోనే ఉన్నాయని అన్నారు. పోలీసులు తీరుపై అప్పిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధర, ఉచిత పంటల బీమా అమలు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాము ఆందోళనకు పిలుపునిచ్చామని పేర్కొన్నారు. అయితే పోలీసులు ఎక్కడికక్కడ గ్రామస్థాయి నాయకులకు నోటీసులిచ్చి కార్యక్రమంలో పాల్గొంటే కేసులు పెడతామని బెదిరింపులకు దిగారని అన్నారు. అయినా రైతులు పెద్దయెత్తున తరలివచ్చారని పేర్కొన్నారు.

## మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ త్వరలో ప్రారంభం - ఎంపి బాలశౌరి



**మచిలీపట్నం, (జర్నలిస్ట్ ఫైల్):** మచిలీపట్నం – రేపల్లె రైల్వే నూతన లైన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. ఎంపి బాలశౌరి ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ మరియు ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా ప్రజలచిరకాల వాంఛ అయిన కొత్తరైలు మార్గం, రైల్వే మంత్రిత్వ శాఖ విధి విధానాలు, మచిలీపట్నం పరిధిలోని రైల్వే సమస్యలపై చర్చ జరిగింది.

ఈ కొత్త రైలు మార్గం ద్వారా కోల్‌కతా నుండి చెన్నై వెళ్ళే రైళ్లు విజయవాడ జంక్షన్ వద్ద బ్రేక్ కాకుండా, మచిలీపట్నం మీదుగా వెళ్ళే అవకాశం కలుగుతుంది. రైలు దూరం సుమారు 70 కిలోమీటర్లు తగ్గుతుంది. ప్రయాణ సమయం మరియు సరుకు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. మచిలీపట్నం పోర్టు నుండి తక్కువ ఖర్చుతో సరుకు రవాణా చేయడం సులభం అవుతుంది. ప్రతిపాదిత కోస్టల్ రైల్వే మార్గంలో ఈ మార్గం కీలక పాత్ర వహిస్తుంది.

రామవరప్పాడు, గూడవల్లి, తెన్నేరు, పెడన, మచిలీపట్నం, మెడికల్ కళాశాల, బందరు పోర్ట్, గుడివాడ గేట్ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు నిర్మాణం కోసం ప్రతిపాదనలు ఎంపి చైర్మన్ కు అందజేశారు. ఇవి కృష్ణా జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

ప్రజలు ప్రతిరోజూ మచిలీపట్నం నుంచి తిరుపతికి రైలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గతంలో కొన్ని బోగీలు కలిపి రవాణా చేయడం వల్ల ప్రయాణికులకు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు, లగేజీ తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీనిని పరిష్కరించడానికి ప్రతిరోజూ ఒక రైలు ఏర్పాటు చేయాలని ఎంపి చైర్మన్ కు సూచించారు.

సమావేశంలో రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్, రైల్వే బోర్డు మెంబర్లు నవీన్ గులాటి, హితేంద్ర మల్హోత్రా, బ్రజ్ మోహన్ అగర్వాల్, డైరెక్టర్ జనరల్ హ్యూమన్ రిసోర్సు రాజగోపాల్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ డిజి మిస్ సోనాలి మిశ్రా, అడిషనల్ మెంబర్ రాజేష్ కుమార్ కశ్యప్, రైల్వే బోర్డు సెక్రటరీ అరుణ్ నాయర్, ఐఆర్‌ఎఫ్‌సిఎల్ ప్రధాన నిర్వహణాధికారి మనోజ్ కుమార్ దూబే, రైల్వే టూరిజం అండ్ కేటరింగ్ కార్పొరేషన్ ప్రధాన నిర్వహణాధికారి సంజయ్ కుమార్ జైన్, సీసీఐ ప్రధాన నిర్వహణాధికారి సంజయ్ స్వరూప్, ఇండియన్ రైల్వే కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రధాన నిర్వహణాధికారి హరి మోహన్ గుప్తా, డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కార్పొరేషన్ డైరెక్టర్ అనురాగ్ శర్మ పాల్గొన్నారు. రైల్వే బోర్డు చైర్మన్ ఈ విషయాలను సానుకూలంగా పరిశీలించి, త్వరలో తగిన చర్యలు చేపట్టేరు అని వివరించారు.

## డెన్మార్క్‌లో జరిగే డిజిటలైజేషన్ కోర్సులో శిక్షణకు ఎంపికైన ఎబిడిఎం మిషన్ డైరెక్టర్ వీరపాండియన్

- దేశం నుంచి నలుగురిని ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఆరోగ్య శాఖలో డిజిటలైజేషన్‌కు జాతీయ స్థాయిలో లభించిన అరుదైన అవకాశం
- వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ అభినందనలు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డిజిటలైజేషన్ సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ రంగంలో స్ఫూర్తిగా ఉన్న డెన్మార్క్ ప్రభుత్వమిచ్చే శిక్షణా కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం 4 రాష్ట్రాల ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ మిషన్ డైరెక్టర్లను ఎంపిక చేయగా, వీరిలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, ఎబిడియం మిషన్ డైరెక్టర్ జి.వీరపాండియన్ కూడా ఉన్నారు. అసోం, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల అధికారులు వీరపాండియన్ తో కలిసి డెన్మార్క్ వెళ్లనున్నారు.

డెన్మార్క్ ప్రభుత్వం పూర్తి ఖర్చులతో నెల రోజుల పాటు డనీడా ఫెలోషిప్ సెంటర్ ప్రోగ్రాం కింద అక్టోబర్ 1 నుంచి 31 వరకు వీరికి శిక్షణ ఇవ్వనుంది. ప్రజారోగ్యసంరక్షణలో డిజిటలైజేషన్, సమాచార సేకరణ, వినియోగంను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2021 లో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ను ప్రారంభించింది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ ను అమలు చేయడంలో ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దీని అమలులో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులకు రూ. 20 కోట్లు ప్రోత్సాకాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం డిజిటలైజేషన్ ప్రోగ్రాం కింద రూ. 16 కోట్లు అందుకుంది. ఈ స్థాయిలో దేశంలో ఏ ఇతర రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ నిధుల్ని పొందలేదు.

**ఏపీలో ఎబిడిఎం సాధించిన ప్రగతి**

రాష్ట్రంలో 4.66 కోట్ల మందికి అభా నంబర్లు నమోదు చేశారు. ఈ సంఖ్య రాష్ట్ర జనాభాలో 92.04 శాతం. దేశంలో ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ స్థానాన్ని సాధించింది. 6.92 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్ని నమోదు చేయడం ద్వారా రాష్ట్రం దేశంలో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. 63,340 మంది వైద్యులు మరియు వైద్య సిబ్బందికి హెచ్‌పిఆర్ నమోదు చేయడం ద్వారా దేశంలో మూడో స్థానంలో రాష్ట్రం నిలిచింది. 21,936 ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సంస్థలకు హెచ్ ఎఫ్‌ఆర్ నమోదు చేసి దేశంలో ఐదో స్థానాన్ని రాష్ట్రం పొందింది. 2.07 కోట్ల మేర స్కాన్ అండ్ షేర్ ద్వారా రోగులు ఎక్కువ సమయం క్యూ లైన్లో నిల్చోకుండా జారీ చేయడం ద్వారా మూడో స్థానాన్ని పొందింది. పై విజయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటరు మొదలుకుని అన్ని వైద్య సంస్థల్లో డాక్టర్ కేర్ అనే సొంత హెచ్ ఎంఐస్ ని, ఎన్ ఐసి యొక్క నెక్స్ట్ జెన్ ఇ–హాస్పిటల్ హెచ్ ఐఎంఎస్ ను అమలు చేసింది.

ఈ పురోగతిననుసరించి నాలుగు రాష్ట్రాల్ని కేంద్రం ఎంపికచేయగా ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. వ్యక్తిగత అభా నంబరు, వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ నంబరు, ఆసుపత్రులు, క్లినిక్‌లకు హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ లో వివరాల నమోదు, ఆసుపత్రుల్లో రోగులకందించే చికిత్సల వివరాల డిజటలీకరణ, ఆసుపత్రుల్లో రద్దీ నివారణకు ఎలక్ట్రానిక్ టోకెన్ల విధానాన్ని ప్రవేశపెట్టడం, వైద్య సేవలు మొత్తం కంప్యూటీకరణ వంటి కార్యక్రమాల్ని ఎబిడిఎం అమలు చేస్తోంది.

## ఉల్లికి మద్దతు ధర రూ.1200లు : కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, (జర్నలిస్ట్ ఫైల్):** అర్లీ ఖరీఫ్ లో పండించిన ఉల్లి రైతులకు రూ. 1200 మద్దతు ధర చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వెల్లడించారు. మంగళవారం ఉల్లి కొనుగోళ్ల అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కొనుగోళ్ల కమిటీ సమావేశాన్ని టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి కొనుగోళ్ల ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఆధార్, బ్యాంకు అకౌంట్ తదితర వివరాలను తీసుకుని, ఎక్కడా పొరపాట్లు లేకుండా ఉల్లి కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్లీ ఖరీఫ్ లో పండించిన ఉల్లి పంటను మద్దతు ధర రూ. 1200 లతో కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 10కోట్లు మంజూరు చేసినందున, వ్యత్యాసపు ధరను రైతులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు సెప్టెంబర్ 20వ తేదీ దాకా ఎర్లీ ఖరీఫ్ పంట వచ్చే అవకాశం ఉందని హార్టికల్చర్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.

మార్కెట్ యార్డుకు వచ్చే ఉల్లి ఫీల్డ్ నుంచి వస్తోందా లేక ఏమైనా రీసైక్లింగ్ జరుగుతోందా అని పరిశీలించేందుకు 5మంది హార్టికల్చర్ అధికారులను మార్కెట్ యార్డులో విధులు నిర్వర్తించేలా నియమించాలని కలెక్టర్ జిల్లా హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. ఉల్లి పంట తీసుకువచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ని ఆదేశించారు. ప్రతి రోజు 500 మెట్రిక్ టన్నుల ఉల్లిని ఇతర ప్రాంతాల మార్కెట్ లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నంద్యాల, కడప జిల్లాల హోల్ సేల్ మార్కెట్ లకు తరలించేందుకు వీలుగా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉల్లి పంట పండించని మండలాల్లో ఎఫ్ పి షాపులకు తరలించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ ఈ రోజు 200 టన్నులు తాడేపల్లిగూడెంకు, 200 టన్నులు హైదరాబాద్ కు, రైతు బజార్ కు 80 టన్నులు పంపుతున్నామని వివరించారు. టెలి కాన్ఫరెన్స్ లో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్క్ ఫెడ్ డీఎం రాజు, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల విడుదలపై సెక్రటేరియట్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హర్షం



- సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** 2018 జూలై నుండి పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను ఆంధ్రప్రదేశ్ సచివాలయ సీపీఎస్ ఉద్యోగులకు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లకు ఏపీ సెక్రటేరియట్ సీపీఎస్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు కోట్ల రాజేష్, ఉపాధ్యక్షుడు నాపా ప్రసాద్, కార్యదర్శి అంబటి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండు సంవత్సరాలుగా చెల్లించక బకాయిగా పెట్టిన నెలవారీ జీతంతో పాటు జమ కావాల్సిన సీపీఎస్ కాంట్రిబ్యూషన్‌ను, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెల్లించిందని గుర్తు చేశారు.

అలాగే, సీపీఎస్ ఉద్యోగులను సంవత్సరాలుగా వేధించిన మిస్సింగ్ క్రెడిట్స్ సమస్యను పరిష్కరించి, దాదాపు రూ. 250 కోట్ల నిధులు విడుదల చేయడానికి ఇటీవలే ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. తొందరలోనే సీపీఎస్ రద్దు అంశం కూడా ఈ ప్రభుత్వ హయాంలోనే పరిష్కారం కానుందనే ఆశాభావాన్ని అసోసియేషన్ వ్యక్తం చేసింది.

## విద్యుత్ చౌర్యంపై విస్తృత తనిఖీలు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంగళవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, సీఆర్డీఏ సర్కిల్ ఆపరేషన్ విభాగం పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ సెక్షన్, ఆత్మకూరు, చినకాకాని, చినవడ్లపూడి, కాజా, కొత్తపాలెం, నూతక్కి, వడ్లపూడి ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించబడ్డాయి. 34 మంది అధికారులు, 102 మంది సిబ్బంది 34 బృందాలుగా ఏర్పడి 2641 విద్యుత్ సర్వీసులు తనిఖీ చేయబడ్డాయి. తనిఖీల్లో మీటరు లేకుండా విద్యుత్ చౌర్యం చేసిన 1 వ్యక్తికి రూ. 0.01 లక్షలు, అక్రమంగా విద్యుత్ వాడిన 1 వ్యక్తికి రూ. 0.20 లక్షలు, అనుమతించిన కేటగిరీకి భిన్నంగా విద్యుత్ వాడిన 2 వ్యక్తులకు రూ. 1.15 లక్షలు జరిమానాగా విధించబడింది. మొత్తం రూ. 4.37 లక్షలు వసూలు చేయబడింది.


విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టం ప్రకారం జరుగుతాయని అధికారులు తెలిపారు. వినియోగదారులు తమ ప్రాపర్టీలోని విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీల్లు ఉండేలా చూసుకోవాలి. సీలు లేకపోతే, తుప్పు పెట్టి ఊడిపోయిన పరిస్థితుల్లో వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలి. సాగర తీర ప్రాంతాల్లో సీల్లు త్వరగా పాడవ్వడం సాధారణం కావున తరచుగా తనిఖీలు అవసరం.

ఏ ప్రాంతంలోనైనా సీలు లేకపోవడం, ఉద్దేశపూర్వకంగా తొలగించడం, గాట్లు పెట్టడం వంటి చర్యలు గమనిస్తే విద్యుత్ చౌర్యం నేరంగా పరిగణించబడుతుంది. మొదటి సారి తప్పిదానికి కాపాండింగ్ పద్ధతిలో జరిమానా చెల్లిస్తే కేసు నుండి విడిపించబడుతుంది. రెండవసారి తప్పిదం చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా చర్యలు తీసుకుంటారు. ఫిర్యాదులు పూర్తి వివరాలతో 9440812263, 9440812360 నంబర్లకు కాల్ లేదా వాట్సాప్ ద్వారా అందించవచ్చని అధికారులు సూచించారు. తనిఖీలలో డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు మరియు ఆపరేషన్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు

**మైదుకూరు సెప్టెంబర్ 9(జర్నలిస్ట్ ఫైల్)** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని మూలబాట నుండి వ్యవసాయ శాఖ కార్యాలయం వరకు వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి ర్యాలీ తలపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్రహ్మంగారి మఠం సోమిరెడ్డి పల్లి పంచాయితీ వైసిపి నాయకులు ఎత్తపు సుబ్బారెడ్డి భూమి రెడ్డి బాలకృష్ణరెడ్డి ఎత్తపు సుబ్బారెడ్డి యత్తపు శేఖర్ రెడ్డి యత్తపు సుధాకర్ రెడ్డి పసుపులేటి వెంకటేష్, పెసల రవి పెసల జగన్ ఉప్పతి రాధ సుబ్బరాజ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయినా పోరాటం కొనసాగుతోంది : సుదర్శన్ రెడ్డి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆదర్శ పోరాటం మరింత ఉత్సాహంగా కొనసాగుతోందని ప్రతిపక్ష అభ్యర్థి బీఎస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటమిని అంగీకరిస్తున్నానని తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు.

'ఫలితం మనకు అనుకూలంగా లేకపోయినా, మనం కలిసి ముందుకు తీసుకువెళ్లదలచిన గొప్ప లక్ష్యం ఏమాత్రం తగ్గలేదు. ఆదర్శ పోరాటం మరింత ఉత్సాహంతో కొనసాగుతుంది. ఈ ఫలితాన్ని నేను వినమ్రంగా అంగీకరిస్తున్నా. మా మహత్తర గణతంత్ర ప్రజాస్వామ్య ప్రక్రియలపై నాకు అపారమైన విశ్వాసం ఉంది. ఈ ప్రయాణం నాకు గౌరవప్రదమైన అనుభవం. నా జీవితాన్ని నడిపించిన విలువలైన రాజ్యాంగ నైతికత, న్యాయం, ప్రతి వ్యక్తి గౌరవం కోసం నిలబడే అవకాశం ఇచ్చింది' అని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

తనను ఉమ్మడి అభ్యర్థిగా నిలబెట్టిన ప్రతిపక్ష నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 'మన ప్రజాస్వామ్యం కేవలం విజయంతోనే కాదు, సంభాషణ, విభిన్న అభిప్రాయాలు, ప్రజల పాల్గొనడం ద్వారా బలపడుతుంది. సమానత్వం, సోదరభావం, స్వేచ్ఛ అనే సిద్ధాంతాలను కాపాడడానికి పౌరుడిగా నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను. మన రాజ్యాంగం ఎల్లప్పుడూ మన జాతీయ జీవితానికి మార్గదర్శక కాంతి కావాలి' అన్నారు.

**నైతికంగా బీజేపీకి పరాజయమే : కాంగ్రెస్**

మరోవైపు ఈ ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ స్పందించింది. ఈ ఎన్నికల్లో ప్రతిపక్షం ఏకతాటిపై నిలిచి గౌరనీయమైన ప్రదర్శనను ఇచ్చిందని పేర్కొంది. వచ్చిన లెక్కల ప్రకారం బీజేపీ విజయం సాధించినప్పటికీ నిజానికి నైతికంగానూ, రాజకీయంగాను ఓటమి అని తెలిపింది.

ఈ ఎన్నికల్లో విజయం సాధించిన రాధాకృష్ణన్?కు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన పోరాటాన్ని ఆదర్శవంతమైనది, ధైర్యవంతమైనది అని అభివర్ణించారు.

'ఇది కేవలం ఎన్నిక కాదు, ఒక ఆదర్శ పోరాటం. అధికారం కేంద్రీకరణ వైపు దారితీసే ప్రభుత్వాలను రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షణ కోసం నిరంతరం నిరోధించాల్సిన అవసరం ఉందని ఇది మరోసారి నిరూపించింది. కొత్త ఉపరాష్ట్రపతి పార్లమెంటు సంప్రదాయాల్లో ఉన్నతమైన విలువలను నిలబెట్టాలి. ప్రతిపక్షానికి సమాన స్థానం, గౌరవం కల్పించాలి. అధికార పక్షం ఒత్తిళ్లకు లోబడకూడదు. దేశంలో రెండో అతిపెద్ద రాజ్యాంగ పదవిగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవి స్వతంత్రత, న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడే శక్తిని ప్రతిబింబించేలా పునరుద్ధరించబడాలిఇక ఈ ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎందుకు అవసరమైందో కూడా గుర్తుంచుకోవాలి. ధన్?ఖడ్ వర్షకాల సెషన్ ప్రారంభం చేసిన రోజునే అకస్మాత్తుగా రాజీనామా చేశారు. ఆ రాజీనామా ఇప్పటికీ వివరణ లేని, గౌరవం లేని రీతిలో జరిగింది. ఇక ముందు రాజ్యాంగ పదవులను గౌరవిస్తూ, పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి మన సంస్థలను నడిపించాలి' అని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్? స్పందిస్తూ, ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షం ఏకమై నిలిచిందని పేర్కొన్నారు. ఈసారి ప్రతిపక్ష అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి 40% ఓట్లు సాధించారని తెలిపారు. 2022లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షం 26% ఓట్లు మాత్రమే పొందిందని గుర్తు చేశారు. ఇది గౌరవనీయమైన పురోగతి అని అన్నారు. అదే సమయంలో, బీజేపీకి వచ్చిన లెక్కల ప్రకారం విజయం నిజానికి నైతికంగానూ, రాజకీయంగానూ పరాజయమే అని విమర్శించారు. ఆదర్శ పోరాటం మాత్రం అచంచలంగా కొనసాగుతుందని వ్యాఖ్యానించారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467